


# మోడల్ మునిసిపాలిటీగా మధిర

మధిర ఉజ్వల భవిష్యత్ మనందరి బాధ్యత

రూ.128కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 10, జూన్ 2024 8 పేజీలు

# మాది ప్రజా ప్రభుత్వం

పైరవీలకు తావులేదు

మంత్రి శ్రీనివాసరెడ్డి




## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రశాంతంగా గ్రూప్-I పరీక్షలు













## ప్రశాంతంగా గ్రూప్I ప్రిలిమినరీ పరీక్ష

ఉదయం 9 గంటలకే కేంద్రాలకు చేరుకున్న అభ్యర్థులు

6649 మంది హాజరు ... 2222 మంది గైర్హాజరు

అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుల గట్టి బందోబస్తు

పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పరీక్ష జరిగింది : కలెక్టర్ ప్రియాంక అలా










## గొర్రెల్ని మింగిన అవినీతి అనకొండలు

మనిషి రూపంలో మానవత్వంలేని మృగాలు

పేద గొల్లల కడుపు కొట్టి రూ.32 కోట్లు మింగారు

దొంగల ముఠాకి పశువైద్యులే నాయకులా?

మచ్చుకైనా కనిపించని యూనిట్లు

ఈ భారీ స్కాంపై ఉన్నతస్థాయి విచారణ

దోపిడీని చూసి అవాక్కయిన ముఖ్యమంత్రి






# ప్రశాంతంగా గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 9 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో నిర్వహించిన గ్రూప్1 ప్రిలిమినరీ రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా జిల్లా అధికార యంత్రాంగం గట్టి బందోబస్తు నిర్వహించారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 8875 మంది అభ్యర్థులకు హాల్‌టిక్కెట్లు జారీ చేయగా జిల్లాలో మొత్తం 21 పరీక్షా కేంద్రాల్లో 6649 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, 2222 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. నిమిషం నిబంధనలు అమలు చేయడంతో అభ్యర్థులు అందరూ సకాలంలోనే అన్ని పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బస్టాండ్, పోస్టాఫీస్ ప్రధాన సెంటర్లలో పరీక్షా కేంద్రాల వివరాలు తెలుపుతూ ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అభ్యర్థులు ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. బయోమెట్రిక్ విధానం అమలు చేయడంతో ముందుగానే పరీక్ష కేంద్రాలకుచేరుకొని బయోమెట్రిక్ విధానం ద్వారా పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు.

**– జిల్లా వ్యాప్తంగా 2222 మంది గైర్హాజరు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రూప్1 పరీక్ష కోసం మొత్తం 8875 మంది అభ్యర్థులు పరీక్షకు



హాజరుకానున్నారని అధికారులు వారి కోసం 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (లక్ష్మీదేవిపల్లి) 552 మంది, అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీ ఏ బ్లాక్ (వేపలగడ్డ), 606 మంది, అబ్దుల్‌కలాం బీ బ్లాక్ (వేపలగడ్డ) 600 మంది, కేఎల్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ (పాల్వంచ)– 480 మంది, ఎస్‌ఆర్ జూనియర్ కాలేజీ (రామవరం ఎస్‌బీసీ నగర్) 288 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీ (కొత్తగూడెం పోస్టాఫీస్) – 432 మంది, సింగరేణి మహిళా జూనియర్ కాలేజీ (హెడ్డాఫీస్) – 408 మంది, నవభారత్ పబ్లిక్ స్కూల్ (పాల్వంచ)– 480 మంది, వివేకవర్ధని డిగ్రీ కాలేజీ (లక్ష్మీదేవిపల్లి) – 480 మంది, ధన్వంతరి ఫార్మసీ కాలేజీ (సుజాతనగర్) 264 మంది, సెయింట్‌మేరీ హైస్కూల్ (కొత్తగూడెం) – 408 మంది, ఎస్‌ఆర్ డీజీ స్కూల్ (రాంనగర్, కొత్తగూడెం) – 504 మంది, గిరిజన బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ (నవభారత్) – 600 మంది, కృష్ణవేణి జూనియర్ కాలేజీ (లక్ష్మీదేవిపల్లి) – 300 మంది, తెలంగాణ శ్రీచైతన్య స్కూల్ (లక్ష్మీదేవిపల్లి) – 288 మంది. సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీ (హెడ్డాఫీస్) – 528 మంది, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ (రుద్రంపూర్) – 240 మంది, త్రివేణి స్కూల్ (కొత్తగూడెం) – 225 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ (రుద్రంపూర్) 360 మంది, డీఏవీ పబ్లిక్ స్కూల్ (పాల్వంచ) 576 మంది, కేఎల్‌ఆర్ ఫార్మసీ కాలేసీ (పాల్వంచ) – 264 మంది మొత్తం కలిపి 8875 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 6649 మంది పరీక్ష రాయగా 2222 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అభ్యర్థుల కోసం పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు తాగునీటి వసతిని కల్పించారు.

**– పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పరీక్ష జరిగింది : కలెక్టర్ ప్రియాంక ఆల**

జిల్లాలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో మొత్తం 8875 మందికి గాను 21 పరీక్షా కేంద్రాల్లో 6649 మంది పరీక్షకు హాజరయ్యారు. 2222 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 74.95 శాతంగా నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు. సిబ్బంది, అధికారులు సమన్వయంతో పరీక్ష ప్రశాంతంగా, విజయవంతంగా జరిగిందని అన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# గొర్రెల్ని మింగిన అవినీతి అనకొండలు

**మనిషి రూపంలో మానవత్వంలేని మృగాలు**

**పేద గొల్లల కడుపు కొట్టి రూ.32 కోట్లు మింగారు**

**దొంగల ముఠాకి పశువైద్యులే నాయకులా**

**మచ్చుకైనా కనిపించని యూనిట్లు**

**ఈ భారీ స్కాంపై ఉన్నతస్థాయి విచారణ**


**దోపిడీని చూసి అవాక్కయిన ముఖ్యమంత్రి**

**సత్తుపల్లి–ప్రభాతవార్త**

కడుపేదలకు ప్రభుత్వం నుంచి అందే ప్రతీ పథకంలోనూ ఏదో ఓ లోపం.,దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందగ్గర్నుంచీ కనిపిస్తున్నదే. కాకపోతే పరిమిత కక్కుర్తితో సరిపెట్టుకుని, లక్ష్యం మాత్రం నీరుకారకుండా చూసేవారు. గుడిని గుడిలో లింగాన్నీ మింగకూడదనే నైతికతతో లంచాల్లోనూ నిజాయితీని చూపించడం జరిగేది. కాలం గడిచే కొద్దీ మనిషి మనుగడలో అత్యాధునిక పోకడలు మిళితమై, సంస్కారం పెంచుకోవాల్సిన ఈ రోజుల్లోనూ.,అభాగ్యులకు అందాల్సిన ఫలాల్ని మృగాల్లా మారి కైంకర్యం చేయడం చాలా బాధాకరం. ఇది సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో గత బిఆర్ఎస్ పాలనా కాలంలో జరిగిన భారీ అవినీతి. రూ.40కోట్లకు పైగా బోగస్ లబ్ధిదారుల పేరుతో కొందరు అధికారులు–దళారీలు చేతులు కలిపి దోచేశారంటే వీళ్ళని ఏమనాలి. కొద్దిరోజులుగా కొన్ని పత్రికల్లో ఈ ఘోరానికి సంబంధించి చాలా అంశాలు వెలుగులోకి వచ్చాయి. చివరికి రుజువవుతున్నదేమంటే., పశు సంవర్ధక శాఖదే ఇందులో కీలకంగా కనిపించడం ఆశ్యర్యాన్ని కలిగిస్తున్నది. తవ్వేకొద్దీ అవినీతి ఊట. చిలికి చిలికి గాలివానై వ్యవహారం రాష్ట్ర ముఖ్యమంత్రి టేబుల్ మీదకు వెళ్ళినట్లు ధృవపడని వార్తల ద్వారా తెలుస్తున్నది. ఆయనే అవాక్కయి తక్షణం ఉన్నతస్థాయి విచారణ జరపాలని ఆదేశించినట్లు ఎప్పటిలానే విశ్వసనీయ వర్గాల భోగట్టా.

**గొర్రెల్ని మింగిన అనకొండలు**

ఇంత పెద్ద స్కాం ఎలా జరిగిందో ఒక్కసారి సింహావలోకనం చేసుకుందాం. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి– పెనుబల్లి– వేంసూరు– కల్లూరు– తల్లాడ మండలాల్లోని నిరుపేద గొల్లకురుమల ప్రయోజనాల కోసం "గొర్రెల యూనిట్లను" ప్రభుత్వం మంజూరు ఇప్పించింది. ఇది 2017 నాటి మాట. మొత్తం 3503 దరఖాస్తులకు గాను.,అందరికీ పథకాన్ని గ్రాంట్ చేశారు. ఒక యూనిట్ ఖరీదు రూ.లక్ష25వేలు. లబ్ధిదారు తనవాటా గా రూ.31250 లు డిడి రూపంలో పశుసంవర్ధశాఖకు చెల్లిస్తే, ప్రభుత్వం అందుకు రూ.93750లు జోడించి 20 మరకలు(ఫీమేల్స్), ఒక పొట్టేలు(మేల్), ఆయా లబ్ధిదారులకు సమకూర్చడం జరుగుతుంది. దీంతో పేద యాదవ కుటుంబాలకు ఉపాధిని చూపాలనేది సర్కార్ సత్సంకల్పం. ఈ యూనిట్లన్నీ ఆంధ్రాలోని అన్నవరం, తుని, ప్రాంతాల్లో మాత్రమే కొనుగోలు చేయాలన్న మాట. పశువైద్యుల పర్యవేక్షణలో లబ్ధిదారులంతా స్వయంగా అక్కడికి వెళ్ళి తమకు నచ్చిన శాల్తీలను ఎంపిక చేసుకుంటారు. అవన్నీ ఆరోగ్యంగా ఉన్నట్లుగా ఈ వైద్యులు సర్టిపై చేయాల్సి ఉంటుంది. ఎవ్వైతే బెనిఫిషర్ తన వాటాగా కట్టిన రూ.31వేల250 లు ఉన్నాయో దాన్నీ.,ప్రభుత్వం నుంచి విడుదలైన గ్రాంటుని కలిపి యూనిట్ ఒక్కంటికి రూ.లక్ష25వేల డబ్బుని స్వయంగా పశువైద్యులే ఎవరైతే అన్నవరం, తుని పట్టణాల్లో గొర్రెలను విక్రయించారో వాళ్ళ బ్యాంకు అకౌంట్లకు చెల్లిస్తారు. నిజానికి ఈ పథకం అమలయ్యే విధానమిది. కానీ దొంగలంతా కలిసి దీన్ని తమకు అనుకూలంగా ఎలి మార్చుకున్నారో చూద్దాం.



**దోపిడీ సాగిన విధానమిది**

ఆంధ్రాల్లోని గొర్రెల విక్రయదారుల అకౌంట్లకు డబ్బు వెళ్ళిపోతే అక్కడినుంచి కమీషన్లు రావడం కష్టంగా మారింది. దీంతో కొత్త పథకాన్ని రచించారు. ఇన్నివేల మంది లబ్ధిదారులకు గాను, కేవలం ఇందులో 80శాతానికి పైగా బినామీలుగా చూపించి, వారు కట్టాల్సిన షేర్‌ని కూడా కొ ందరు బ్రోకర్లే పెట్టుబడి పెట్టి, కాగితాల మీద ఉన్న లబ్ధిదారుల చేతుల్లో ఎంతో కొంత పెట్టి వారిపేరుతో దళారీలే సర్కారీ సొమ్ము ని కాజేయడానికి తెరతీశారు. సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ఓ బ్రోకర్.,తన బంధుగణాల పేరుతో ఆంధ్రాలోని బ్యాంకుల్లో అకౌంట్లు తెరిచి, తానే గొర్రెల విక్రయ దారుగా అవతారమెత్తి, ఈ మొత్తం యూనిట్ల సొమ్ముని కాజేసినట్లు ప్రాథమికంగా ధృవపడుతున్నది. అక్కడ గొర్రెలు ఉండవు పాడూ లేదు. కొన్నట్లు, తోలుకొచ్చినట్లు పేపర్లమీద చూపిస్తారు. అసలు ఆ వ్యక్తి గొర్రెలు అమ్మితే కదా. ఏం లేదు. అంతా బోగస్. ఈవిధంగా రూ.30 కోట్లకు పైగా ప్రభుత్వ ధనాన్ని భోంచేసేశారు.

**వాటాల్లో తేడాతోనే గుట్టురట్టు**

ఐతే దొంగల ముఠాలోని సభ్యుల మధ్యన వాటా పంపకాల్లోని వ్యత్యాసాలతోనే గుట్టు వీధికెక్కినట్లు తెలుస్తున్నది. అదెలాగో చూద్దాం. గొర్రెలను అమ్మినట్లు నాటకమాడిన నకిలీ విక్రయదారు ఆటలు సాగాలంటే, అతని దొంగ అకౌంట్లకు రూ.కోట్లు బదిలీకావాలంటే పశువైద్యుల సహకారం లేకుండా ఎట్టిపరిస్థితుల్లోనూ నడవదు. ఖచ్చితంగా ఈ పాపంలో వారి పాలు ఉన్నట్లే. ఐతే ఇలా దొంగతనాలకు పాల్పడినప్పుడు వచ్చిన లబ్ధి విషయంలో బ్రోకర్ల మధ్యన తీవ్ర మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఒకే వ్యక్తి అధికభాగాన్ని కాజేయాలని చూడటం, మిగిలిన వారు దాన్ని వ్యతిరేకించి తమకూ సమ భాగాలు పంచాలని డిమాండ్ చేయడంతో యవ్వారం రచ్చకెక్కింది. బాలకృష్ణ అనబడే ఓ గొర్రెల విక్రయదారు నుంచి మరో బ్రోకర్‌కి లక్షలాది రూపాయలు ట్రాన్స్‌ఫర్ అయినట్లు తేలిపోతున్నది. ఇది తాను అప్పుకింద ఇచ్చానని అతను చెప్పడం, వాడి బొంద ఇన్ని లక్షల అప్పు ఇచ్చే కెపాసిటి వాడికెక్కడిదని రెండవ బ్రోకర్ గేలి చేయడం, ఇదంతా చూస్తుంటే ప్రభుత్వం ఇతగా కళ్ళు ఎలా మూసుకుందో తెలియడం లేదు. దొంగ తనాలకు పాల్పడినప్పుడు వీళ్ళంతా ఐక్యంగానే ఉన్నారు. తీరా వాటాలు పంచుకునే సమయానికి తేడాలు వచ్చిపడ్డాయి. ఇక్కడ విశేషమేమంటే ఇద్దరు పశువైద్యాధికారులు కూడా ఒకరిమీద ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. ఓ డాక్టర్ విషయంలో మరో అధికారి ఇలా వ్యాఖ్యానించారు. ఆమెకు ఖరీదైన బంగ్లా, కారు ఎక్కడినుంచి వచ్చాయట ? అంటే ఈ నిందలు పడ్డ అధికారి ధీటుగా సమాధానం చెబుతున్నారు. వీళ్ళిద్దరూ మీరు దొంగంటే మీరు దొంగ అంటూ బురద చిమ్ముకుంటుండడంతో నానా ఛండాలంగా పరిస్థితి తయారయింది. సభ్య సమాజం ముందు ప్రతిష్ఠాత్మక పశుసంవర్ధక శాఖ తలదించుకుంటున్నది. లబ్ధిదారు జాబితా దగ్గరపెట్టుకుని క్షేత్రస్థాయిలో విచారణ జరిపితే ఈ దొంగలంతా కలిసి ఎవరెంత తిన్నారో తేలిపోతుంది.

అంతే కాదు., బాలకృష్ణ అనే వ్యక్తి బ్యాంకు అకౌంట్లకు ఇన్నికోట్ల ధనాన్ని వెటర్నరీవారు ఎలా పంపించారో కూడా బయటకు రావాలి. అసలు లేని గొర్రెలకు ఆరోగ్య తనిఖీ ధృవీకరణకు ఇచ్చిన ప్రబుద్ధులు ఎవరో కూడా నిజాలు తవ్వితీయాలి. దీనిపై లోతైన అంశాలతో రేపటినుంచి మరిన్ని కథనాలను అందించడం జరుగుతుంది.

## మల్లన్న గెలుపు పట్ల సంబురాలు



*రుద్రంపూర్, జూన్ 9 - ప్రభాతవార్త:*
ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించిన సందర్భంగా రామవరం కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టీయూసీ నాయకులు ఆదివారం సంబురాలు జరుపుకున్నారు. గత నెలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో మిత్రపక్షాలు సీపీఐ, సీపీఎం, టీజేఎస్ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నకు భారీ మెజార్టీ దక్కిందని అన్నారు. ఈ విజయంలో ముఖ్య పాత్ర వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జానీమియా, హుస్సేన్, సత్యరాజ్, హరిసింగ్, సారంగపాణి, గొర్రె బాబురావు, రెడ్డి శ్రీనివాస్, వాలీ, జావీద్, మధు, గణేష్, ఆయూబ్, రాజు, నజీర్, కుమార్, శ్రీనివాస్, నారాయణ, దొమ్మేటి నాగేశ్వరరావు, రాహుల్‌రెడ్డి, రాజ్‌కుమార్, రేవంత్, పవన్, గౌస్, మల్లారపు కొమరయ్య, పోశం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉర్దూఘర్ కమిటీ సమావేశం



*కొత్తగూడెం టౌన్, జూన్ 9 - ప్రభాతవార్త:*
స్థానిక ఉర్దూఘర్‌లో ఉర్దూఘర్ కమిటీ, పట్టణ ముస్లిం మత పెద్దల సమావేశమయ్యారు. ఉర్దూఘర్ కమిటీపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఇటువంటి ఆరోపణలను పునరావృతం కాకుండా ఉండాలని, ఎవరైనా కమిటీపై తప్పుడు ఆరోపణ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నయీంఖురేషి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూఘర్ అధ్యక్షుడు నయీంతో పాటు వైస్ ప్రెసిడెంట్ మహమూద్, జావీద్ సటే, రుక్సానా, ఎండీ గౌస్‌పాషా, ఎంఏ రజాక్, గౌస్ మైయినుద్దీన్, జానీ పాషా, అమీర్ ఖాద్రీ, యాకూబ్ ఖాద్రీ, సిరాజ్‌లు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష



*కొత్తగూడెం లీగల్, జూన్ 9 - ప్రభాతవార్త:*



భారతదేశంలోని న్యాయ వ్యవస్థ మరింత ఉన్నతంగా ఎదగడం కోసం ఆలిండియా లాయర్స్ యూనియన్ కృషి చేస్తుందని ఐలూ జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ మక్కడ్ అన్నారు. ఈ నెల 23వ తేదిఈన హైకోర్టు వారు తలపెట్టిన జూనియర్ సివిల్ జడ్జి నియామకాల కోసం నిర్వహిస్తున్న స్క్రీనింగ్ టెస్టులో ఉత్తీర్ణత సాధించడం కోసం ఆదివారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాల్‌లో ఐలూ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. అత్యధిక మార్కులు సాధించిన కాటూరి బిందును వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కిషన్‌రావు, దూదిపాల రవికుమార్, నల్లమల ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## పేయింటర్స్ యూనియన్ అధ్యక్షుడిగా వందనం



*చండ్రుగొండ, జూన్ 9 - ప్రభాతవార్త:*
పేయింటర్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా రసవత్తరపు వందనంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చండ్రుగొండలో ఆదివారం బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్లు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అధ్యక్షుడిగా వందనంతో పాటు ఉపాధ్యక్షుడిగా మాగంటి శ్రవణ్, కార్యదర్శిగా సిరికొండ వీరభద్రంలను ఎన్నుకున్నారు.

## బీఎస్పీ మండల అధ్యక్షుడిగా గుగులోత్



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 9 - ప్రభాతవార్త:*
బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడిగా రేగళ్ల పెద్దతండాకు చెందిన గుగులోత్ వెంకటేశ్వర్లును బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్‌రావు ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా గుగులోత్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పార్టీ బలోపేతం కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి పూర్తిస్థాయి బూత్ కమిటీల నియామకం చేస్తానని, అదే విధంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని పంచాయతీల్లో బీఎస్పీ గెలుపునకు కృషి చేస్తానని, రేగళ్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పట్టాల సమస్యలకు ప్రజలను మమేకం చేసి దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్, జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్‌రావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, వినయ్ జర్పుల అశోక్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

## మోదీ సాధ్యంతోనే దేశాభివృద్ధి



*పాల్వంచ టౌన్, జూన్ 9 - ప్రభాతవార్త:*
భారతదేశపు ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి ఎన్నిక పట్ల పాల్వంచ బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్ ఆధ్వర్యంలో వికలాంగుల కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. నరేంద్రమోదీ సారథ్యంలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదగబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పంచమ పథకాలను అమలు చేయబోతున్నారని అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం నుంచి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్‌కు కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించడం పట్ల వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు తోకల నర్సిదాస్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కల్లోజు నాగరాజు, నాయకుడు వంశీ, లక్ష్మణ్, తాపాక రేణుక, కుంపటి లక్ష్మీ, మహాలక్ష్మీ, పోలింగ్ బూత్ అధ్యక్షులు బాణాల అంజి పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంః కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, జూన్9 - ప్రభాతవార్త:*
గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ఆదివారం పబ్లిక్‌సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్1 పరీక్షకు జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాల్లో 8,871 మంది అభ్యర్థులకు 6,649 మంది పరీక్షకు హాజరయ్యారని 2,222 అభ్యర్థులు గైర్హాజరయ్యారన్నారు. హాజరుశాతం 74.95శాతంగా నమోదయినట్లు ప్రకటించారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

*కొత్తగూడెం కలెక్టరేట్, జూన్9 - ప్రభాతవార్త:*



జిల్లావాసులు సమస్యలు, ఫిర్యాదులను అందించడానికి ప్రజావాణిని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ఈనెల 10న (సోమవారం) ఉదయం 9.30 నుంచి 12గంటల వరకు కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తులను లిఖిత పూర్వకంగా అందించాలన్నారు. జిల్లా అధికారులు సకాలంలో కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు.

## ఈపీ ఆపరేటర్లకు శిక్షణ ఇప్పించాలని వినతి



*రుద్రంపూర్, జూన్ 9 - ప్రభాతవార్త:*
ప్రతీ ఏడాది నిర్వహించే ప్రొఫెషనల్ డ్రైవింగ్ టెస్టు కోసం సింగరేణి సంస్థ ద్వారా లారీ ఏర్పాటు చేసి ట్రెనింగ్ ఇచ్చే వారని, ఈ సారి కూడా అలాగే ఇప్పించాలని ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఏరియా జీఎం శాలెంరాజును కోరారు. ఆదివారం జీఎంను కలిసి విన్నవించారు. సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈపీ ఆపరేటర్ వేకెన్సీలు ఏర్పడటంతో యాజమాన్యం సర్క్యూలర్ జారీ చేసిందని, ఇంటర్నల్ ఉద్యోగులకు ఈ నెల 18, 19 తేదీల్లో రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో టెస్టు ఉందని, ఇందుకోసం యాజమాన్యం చొరవ చూపించి అభ్యర్థులకు శిక్షణ ఇప్పించాలని కోరారు. స్పందించిన జీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

## నిరుపేద యువతి వివాహానికి చేయూత



*కొత్తగూడెం అర్బన్, జూన్ 9 - ప్రభాతవార్త:*
నిరుపేద యువతి వివాహానికి రాష్ట్ర మైనార్టీ నాయకుడు నయీంఖురేషి చేయూతనందించారు. ఆదివారం పాత డిపో ఏరియా మసీదులో కొత్తగూడెం న్యూ గొల్లగూడెంకు చెందిన మహ్మద్ రఫాత్ కుమార్తె ముబీనా వివాహం ఖమ్మం చెందిన పాషా కుమారుడు షేక్ ఆఫీద్ పాషాతో పాతడిపో మసీదులో వక్ఫ్‌బోర్డు ఖాజీ ద్వారా వివాహం జరిపించారు. వధువు వరులకు పెళ్లి కానుకగా అవసరమైన ఫర్నీచర్, కిచెన్ సామాగ్రిని అందజేశారు. ఈకార్యక్రమంలో అమీర్ ఖాద్రీ, జాఫర్ ఖురేషి, మైనుద్దీన్, జానీ, అప్సర్, బాబుజానీ, రజాక్‌లు పాల్గొన్నారు.

# ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ

**గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అందుకున్న చిన్నారులకు మంత్రి పొంగులేటి అభినందన**



**ఖమ్మం, జూన్ 9, ప్రభాతవార్త:** ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుందని తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నటరాజ నృత్య కళానికేతన్ 48వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో తమ నృత్య ప్రదర్శనలు చేసిన సందర్భంగా పలువురు చిన్నారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల్లో కూడా ప్రాచీన కళలకు ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఇతరదేశాల్లోనే కాకుండా భారతదేశంలో కూడా కూచిపూడి, భరతనాట్యం, కథక్ తదితర కళలలో మంచి ప్రాచుర్యం పొంది జాతీయ, అంతర్ జాతీయ రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటున్నారని చెప్పారు. నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు మాస్టార్ ఎస్.మాధవరావు 48 సంవత్సరాలుగా వేలాది మంది పిల్లలకు శిక్షణ ఇవ్వడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని మాధవరావుకు సూచించారు. పోటీ ప్రపంచంలో అత్యంత కీలకంగా ఉన్న భరతనాట్యం, కథక్ తదితర అంశాలపై నేటితరం చిన్నారులు తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు ఎస్.మాధవరావు, సీనియర్ జర్నలిస్టు మాధవరావు యోగినాటి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకుప్రతిపాదనలు తయారుచేయాలి

**- మణుగూరు ప్రజాభవన్‌లో అధికారులతో ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :** పినపాక నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పనుల కోసం కొత్తగా ప్రతిపాదనలు తయారుచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ప్రజాభవన్(ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పీఆర్, ఆర్అండ్‌బీ, ఐటీడీఏ, ఇరిగేషన్ అధికారులతో పాటు మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పినపాక ఏజెన్సీ అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలని, అన్నిశాఖల అధికారులు అభివృద్ధి కోసం కొత్తగా ప్రతిపాదనలు సిద్ధంచేసి అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వశాఖల ఇంజనీరింగ్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ I పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, జూన్ 9 - ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అబునదల్‌కలాం ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కొత్తగూడెం, పాల్వంచలోఇన 21 పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## కూనంనేని సమక్షంలో సీపీఐలో చేరిన కౌన్సిలర్లు



**- ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధం**
**- నియోజకవర్గంలో సీపీఐని తిరుగులేని శక్తిగా నిలుపుతా**
**- పార్టీ సిద్దాంతానికి కట్టుబడి ప్రజలకోసం పనిచేయండి**
**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





**కొత్తగూడెం టౌన్, జూన్ 9 - ప్రభాతవార్త:** కొత్తగూడెం పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 19, 12 వార్డు కౌన్సిలర్లు విజయలక్ష్మీ, బండి నరసింహారావుతో పాటు మరో వంద కుటుంబాలు ఆదివారం సీపీఐ పార్టీలో చేరారు. వీరికి కూనంనేని ఎర్రకండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్న వర్గాల ప్రజలకు సీపీఐ పార్టీ అండదండగా ఉండి వారి సమస్యలను తీర్చడంలో ముందుం టుందని, సీపీఐ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడుతుందని హామీఇచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐ మొదటి నుంచి కార్మిక, కర్షక వర్గాల సమస్యలు తీర్చడంలో ముందుంటుందని చెప్పారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో సీపీఐని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు కషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని నిని మున్సిపల్ కౌన్సిలర్లు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాస్, దుర్గారాసవి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వంగా వెంకట్, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, ఫహీం, వార్డు కౌన్సిలర్లు యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, విజయ్, దుర్గ, లగడపాటి రమేష్, రమణ మూర్తి, క్రిష్టఫర్, గోపీకృష్ణ, ప్రభాకర్, ఎరకల రామారావు, రమేష్, గుత్తుల శ్రీనివాస్, మూడెత్తుల శ్రీను పాల్గొన్నారు.



## జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో హార్వెస్ట్‌కు ఉన్నత శ్రేణి ఫలితాలు

**ఖమ్మం విద్యావిభాగం, జులై 9, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కేంద్ర విద్యాశాఖ వారు ఎన్‌టిఏ వారి ఆధ్వర్యంలో నిర్వహించే జెఈఈ అడ్వాన్స్‌డ్ ఇంజనీరింగ్ ప్రవేశ అర్హత పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ఉన్నతశ్రేణి ఫలితాలు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 26న నిర్వహించి జూన్ 9న ఫలితాలు ప్రకటించడం జరిగిందన్నారు. తమ విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కేటగిరీల వారిగా ఉత్తమ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. తమ విద్యార్థి వి.జశ్వంత్ 94 ఆలిండియా కేటగిరి ర్యాంకు సాధించడం జరిగిందన్నారు.ఏ.గోపీచంద్ 161 ఆలిండియా కేటగిరి ర్యాంకు, కె.మనోహర్ చౌహాన్ 337 ఆలిండియా కేటగిరి ర్యాంకు, డి.సంతోష్ 433 ఆలిండియా కేటగిరి ర్యాంకు, ఎన్.తపస్వి 873 కేటగిరి ర్యాంకు,బి.శరన్‌మేఘ 878 కేటగిరి ర్యాంకు, బి.హైందవిరాథోడ్ 888 కేటగిరి ర్యాంకు, వి.విష్ణుతేజ 1134 కేటగిరి ర్యాంకు, ఎమ్.దీరజ్‌కుమార్ 1721 కేటగిరి ర్యాంకు, టి.స్పందన 1237 కేటగిరి ర్యాంకు, బి.పావనలక్ష్మి 1244 కేటగిరి ర్యాంకులు సాధించగా 2వ కేటగిరిలో ఎమ్.బైపిసి విద్యార్థి ఏ.జిఘ్నేష్, కృష్ణప్రసాద్ 2876 ఆలిండియా ర్యాంకు, జి.రాజ్‌వర్ధన్ 4589 ఆలిండియా ర్యాంకు, ఎన్.అనీష్8180 ఆలిండియా ర్యాంకు, ఎమ్.లోకేష్‌సాయి 4024 ర్యాంకు, టి.అభినవ్ 16963 ఆలిండియా ర్యాంకు సాధించడం జరిగిందని వారు వివరించారు. ఆదివారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.

## జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కృష్ణవేణి విజయదుందుభి

**ఖమ్మం విద్యావిభాగం, జులై 6, ప్రభాతవార్త:**



నగరంలో జెఈఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాల్లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయఢంకా మ్రోగించారు. జెఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన కళాశాల విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ లోను తమ ప్రతిభ కనబర్చారు. కళాశాలకు చెందిన బి.నితిన్ 714, సాయికిరణ్ 885, పి.రోహిత్‌కుమార్ 961, బి.చరణ్ 1029, ఎమ్.మోహిత్ నాయక్ 1279, బి.అఖిల్ 1338, ఎస్.ప్రియదర్శిని 2574, జి.కార్తిక్ 2630, ఎమ్.ఆనంద్‌కుమార్ 2782, ఎమ్.శశాంక్ 3265, ఎమ్.జీవని 4851, ఎమ్.ఉజ్వల, మానస 6600, పి.నవదీప్ 6607 విద్యార్థులు ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వర్‌రావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకడమిక్ ఇంచార్జి వంశీకృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్ అభినందించారు.

## విజయవంతమైన జేసిజే మోడల్ టెస్ట్

**ఖమ్మంలీగల్, జులై 9, ప్రభాతవార్త:**



ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ఇండియా లాయర్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి అభ్యర్థులకు మోడల్ టెస్ట్‌ను ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ టెస్ట్‌కు ఐలు కేంద్ర కమిటి మెంబర్ ఎదునూతల శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర కమిటి కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు, మీసాల వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా కమిటి అధ్యక్షులు నల్లమల నవీన్, చైతన్య కార్యదర్శి చింతనిప్పు వెంకట్, ఐలు నాయకులు జక్కంపూడి నాగేశ్వరరావు, తన్నీరు పాపయ్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో న్యూవిజన్ ప్రభంజనం

## ఓపెన్ కేటగిరిలో 644, 760 ర్యాంకులు

## హర్షం వ్యక్తం చేసిన చైర్మన్ సిహెచ్.జి.కె.ప్రసాద్

**ఖమ్మం విద్యావిభాగం, జులై 9, ప్రభాతవార్త:**
దేశంలోని ప్రముఖ ఐఐటిలో ఇంజనీరింగ్ విద్యా ప్రవేశార్ధం అత్యంత ప్రతిష్టాత్మకగా నిర్వహిచిన జెఈఈ అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో నగరలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల మరోసారి విజయ ప్రభంజనం సాధించింది. ఈ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో కె.వర్షిత్ 644, జి,మహశ్వీ 760 ర్యాంకుతో ఖమ్మం జిల్లా చరిత్రలో అత్యుత్తమ ర్యాంకులు సాధించటమే కాకుండా తెలంగాణలో హైద్రాబాద్ మినహా ఏ ఇతర జిల్లాలో సాధించని ఘనత కేవలం న్యూవిజన్‌కు మాత్రమే సాధ్యం



అయింది. కేటగిరిలో బి.ప్రభంజన్ జాదవ్ 12వ ర్యాంకుతో, వివిధ కేటగిరిలో 1000లోపు 24మంది, 5000లోపు68 మంది విద్యార్ధులు ర్యాంకులు సాధించినట్లు అంతేకాకుండా యన్‌టిఏ వారు ప్రకటించిన నీట్ ఫలితాల్లో అలిండియా 780వ ర్యాంకు సాధించారని చైర్మన్ సిహెచ్‌జికె.ప్రసాద్ తెలిపారు. వివిద కేటగిరిలలో బి.ప్రభంజన్‌జాదవ్ 12, కె.వర్షిత్ 58, ఎమ్.నితిష్‌కుమార్ 79, డి.మురళి కృష్ణ 97, వి.రిషిత్ పవర్ 102, జి.మహశ్వి111, జి.శ్రీరామ్ 210, సిహెచ్.భావన 294, ఎమ్.జిత హర్షిణి 297, జి.లోకేష్ 341, పి.రేవంత్ 382, వి.దివ్యశ్రీ 386, కె.పుష్పక్ శివసాయి 429, ఎమ్.నమిత 519, బి.హరిచందన 540, జి.వత్సల్యసెన్ 548, మురహరిష్ 646, డి.ప్రదీప్ 677, ఎస్.రుషిదర్‌రెడ్డి 726, ఎండి.రిదాసామ్రిన్ 749, ఆర్.ప్రణిష్ 756, బి.ప్రతి 851, బి.బానుశంకర్ 889, జె.విఘ్నేష్947వ ర్యాంకు వంటి ఆలిండియా ర్యాంకులు వివిధ కేటగిరిల నుండి సాధించినట్లు తెలిపారు. కళాశా ల స్థాపించిన నాటి నుండి ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మక ఐఐటిలో 44, ఎన్ఐటిలో 43, ఐఐటి బిట్‌సాట్‌లో 20, ఎమ్‌బిబిఎస్‌లో 41 మంది విద్యార్థులను ప్రతిఏడాది చేర్చుతూ సరికొత్త ఫలితాలను కైవసం చేసుకుంటూ ఖమ్మం జిల్లాలోనే ఉత్తమ కళాశాలగా నిల్చిన న్యూవిజన్ మరోసారి అదే ప్రభంజనాన్ని కొనసాగిస్తూ అలిండియా స్థాయిలో, విద్యార్థులు ర్యాంకులు సాధించడం గర్వకారణమని ఆయన తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన తల్లిదండ్రులను, అద్యాపకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు, అధ్యాపకబృందం పాల్గొని అభినందించారు.



## కుట్టు మిషన్లు పంపిణీ

**కార్పొరేషన్, జులై 9, ప్రభాతవార్త:**
నగరంలో 35వ డివిజన్ కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో మోతీనగర్‌లో మహిళల ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపియం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు పాల్గొని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుట్టుమిషన్ల దాత సాయి గణేష్ ట్రేడర్స్‌ప్రొపైటర్ కేశ నరసింహారావు, జనశిక్షణ సంస్థ డైరెక్టర్ రాధాకృష్ణ, సిపియం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాస్‌రావు, సిపియంత్రిటౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, స్థానిక డివిజన్ నాయకులు సిద్దిల రాజు, తమ్మినేని రంగారావు, అమీనా, వెల్లంపల్లి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణ, ఫలితాలపై విచారణ జరిపించాలి

## పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్

**ఖమ్మం, విద్యావిభాగం, జులై 9, ప్రభాతవార్త:**
నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్ దేశ వ్యాప్తంగా మెడికల్ కోర్సులు, దంత వైద్య విద్యా కోర్సులు చదవాలనుకునే 24లక్షల మంది విద్యార్ధులు మే5న ప్రవేశ పరీక్ష వ్రాసారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ యూజీ 2024 పరీక్షను సక్రమంగా నిర్వహించకపోవడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రగతిశీలప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రశ్నాపత్రం లీకేజి ఆరోపణలు జరగడం ఇప్పుడు అవకతవకలు విడుదల చేసిన ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఫస్ట్ ర్యాంకు రావడం వారిలో ఎనిమిది మంది ఒకే



కేంద్రం కావడం గమనార్హంగా ఉందన్నారు. గతంలోనే సుప్రీంకోర్టు నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు సమీక్షించడం కోసం సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. నరేంద్రమోడీ ప్రభుత్వ హాయంలో ఉద్యోగ పరీక్షలు, ప్రవేశ పరీక్షలు ప్రతిది లీకేజి లేదా ప్యాకేజిలకే పరిమితమవుతున్నాయి. తక్షణమే నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపి మరోసారి నీట్ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పిడిఎస్‌యు కమిటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు విష్ణు, స్టాలిన్, నరేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో వెలాసిటి విజయకేతనం



**ఖమ్మం విద్యావిభాగం, జులై 9, ప్రభాతవార్త:**
జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో వెలాసిటి విద్యార్థి అల్ ఇండియా ర్యాంకు సాధించాడు. టి.వినిత్‌కుమార్ 956వ ర్యాంకు సాధించి ఇండియాలోనే మంచి కళాశాలల్లో చేరుటకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా అత్యుత్తమ ర్యాంకును సాధించిన విద్యార్థి టి.వినిత్‌కుమార్‌ను అకడమిక్ డీన్ మహ్మద్ యాకుబ్, చైర్మన్ శెట్టి లక్ష్మణ్‌రావు, సెక్రటరీ కరస్పాండెంట్ మల్లోలు రవి, ప్రిన్సిపాల్స్ శ్యామ్, సిహెచ్ వెంకట్, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

# రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు 25మంది ఎంపిక

**ఖమ్మ రూరల్, జులై 9, ప్రభాతవార్త:**
నగరంలోని టిఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్లో ఈనెల రెండో తారీఖున జరిగిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మహిళా, పురుషుల పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన 25 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రటరీ సిహెచ్ మనోజ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషుల విభాగంలో 59కేజిల పవర్ లిఫ్టింగ్‌లో జి.సతీష్, 66కేజిల భాగంలో బి.సాయికిరణ్, 74 కేజిల విభాగంలో కె.గోపిచంద్, 83కేజిల విభాగంలో ఎం.పవన్, జయప్రదీప్ 93కేజిల విభాగంలో, వై.స్వర్ణకుమార్, పి.సిద్దార్ధ 105 కేజిల విభాగంలో, బి.రాజ్ 120 కేజిల విభాగంలో బి.కార్తిక్, బి.ప్రమోద్, 120 కేజిల విభాగంలోఓ సిహెచ్.రేవంత్, మహిళా విభాగంలో 47కేజిల కె.నేహ, 52కేజిల విభాగంలె ఎండి రెహమతున్నీసాబేగం, 57 కేజిల విభాగంలో వి.దివ్య, 63కేజిల విభాగంలో స్రవంతి, కె.షైనీ,సమిత 69 కేజిల విభాగంలో సిహెచ్ నగీన శరీర అయేషా 72 కేజిల విభాగంలో ఏ.శాలిని, బి,యమునా, 24కేజిల విభాగంలో వి.కీర్తన, టి.నిషా, 84 ప్లస్ విభాగంలో ఈ అర్హత పొందారు. వీరు జులై 6,7 తేదిల్లో ఖమ్మంలో జరగనున్న సీనియర్ స్టేట్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలకు సపోర్ట్ చేసిన క్లాసిక్ జిమ్ ప్రొఫైటర్ సిహెచ్.నగీన చౌదరి, వ్యాపారవేత్త రాపర్తిరాజా, ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గౌస్‌పాషా, రాష్ట్ర స్థాయికి ఎంపికైన లిఫ్టర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# గాంధీచౌక్‌లో మెగా హెల్త్‌క్యాంప్

**కార్పొరేషన్, జూన్ 9, ప్రభాతవార్త:**



నగరంలో మెగా హెల్త్‌క్యాంప్ వరసిద్ది ప్రదాత శిరిడి సాయిబాబా మందిరలో ఆదివారం ఉదయం 8గంటల నుంచి 1.00గంట వరకు నిర్వహించామని వేములపల్లి వెంకటేశ్వరరావు, కాకరపర్తి సూర్యనారాయణ సహకారంతో పోతుగంటి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో నిర్వహిచారు. సేవయే పరమావదిగా మానవ సేవలు మాధవసేవలతో సమానమని నమ్మిన మానవత్వం మణిదీపం సేవా రత్నం ప్రముఖ డా.గణేష్ పత్తి ఎండి జనరల్ మెడిసన్ గోల్డ్‌మెడలిస్ట్ ఈ క్యాంపులో పాల్గొని ప్రజలకు షుగర్‌టెస్ట్, బిపి, కొలెస్టరాల్ టెస్ట్, థైరాయిడ్ టెస్ట్, హెబిఏ1సి టెస్ట్, ఉచితంగా సేవ చేశారు.ఈ క్యాంపుకు వచ్చే ప్రజలకు తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు అవసరం లేకుండా సేవాభావంతో అందించారు. ఈ క్యాంపుకు క్రియాశీలకంగా సహాయ సహకారాలు అందించినటు వంటి బెల్లం మనోహర్, మీసా రాజేశ్వరరావు, కట్కూరు జగదీశ్వర్‌రెడ్డి, సూర్యదేవర అప్పారావు, గౌని హనుమంతరావు, మోటమర్రి లక్ష్మిపతి, రామాచారి,రమేష్‌బాబు తదితరులు ఈ క్యాంపును విజయవంతం చేశారు.

# సర్వజ్ఞ విద్యార్థికి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి



**ఖమ్మం, విద్యావిభాగం, జులై 9, ప్రభాతవార్త:**
టేబుల్ టెన్నిస్ అండర్-14/ అండర్-17 ఇయర్స్ బాలురు రాష్ట్ర స్థాయి జిల్లా తెలంగాణ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్పోర్ట్స్ జోన్ పోటీలో నగరంలోని వీడియోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాల 6వ తరగతి చదువుతున్న గౌరీషెట్టి చార్విక్ మొదటి బహుమతి గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ నాగేంద్రకుమార్, నీలిమలు విద్యార్థిని అభినందిచారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్వి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ తన విద్యార్థి గౌరిశెట్టి చార్విక్ ఈ ఘనత సాధించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థుల సృజనాత్మకతను, ప్రతిభను విద్యార్థి దశలోనే గుర్తించి వారి భవిష్యత్తు కోసం వారిని ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల ఆశించిన లక్ష్యాన్ని సాధించడంలో సర్వజ్ఞ పాఠశాల ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు. అలాగే డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు ప్రాముఖ్యతనిచ్చి, అన్ని రంగాల్లో మార్గదర్శకులుగా మారి అన్నివిషయాలను నేర్చుకోవడం ద్వారా కొత్త సమాజ నిర్మాతగా మారగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మంలో జరిగిన తెలంగాణ స్టేట్ స్కూల్ గేమ్స్, ఫెడరేషన్ స్పోర్ట్స్‌జోన్ ఆవార్డు ప్రధాన వేడుకల్లో పాల్గొన్న సర్వజ్ఞ స్కూల్ విద్యార్థి జి.చార్విక్ జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ అండర్-14, అండర్-17 కేటరిగి జ్ఞాపక ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రజని, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులను అభినందించారు.




# తుమ్మలచెరువు చేపల సొసైటీని ఆదివాసీలతో నూతన కమిటీని ఏర్పాటుచేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఆదివాజీ జేఏసీ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వాపురం మండలం ఆదివాసీ జేఏసీ నాయకులు ఆదివారం కలిశారు. తుమ్మల చెరువు చేపల సొసైటీని పూర్తిస్థాయిలో స్థానిక ఆదివాసీలతో నూతన కమిటీని ఏర్పాటు చేయాలని, చింతిర్యాల గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ భూములకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేయాలని అసంపూర్తిగా ఉన్న రెండు పడకల భవన నిర్మాణాలను పూర్తిచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వేములూరు, మనుబోతులగూడెం గ్రామాలకు సరైన రవాణా మార్గం, వాగులకు వంతెనల నిర్మాణం చేయాలని, గొందిగూడెం, భీమవరం, రామవరం గ్రామాల వ్యవసాయ భూములకు వెళ్లేమార్గం, బండ్లవాగు చెరువు వరకు గ్రావెల్‌రోడ్డు, త్రీఫేస్ కరెంటు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీ లో అక్రమంగా ఇసుక, మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలన్నారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు కొత్తభవనాలు మంజూరుచేయాలని, మంచినీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆదివాసీ జేఏసీ నాయకులు కల్లూరి నర్సింహారావు, తోకల చంద్రశేఖర్, నరేష్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి మండలవాసికి ఆహ్వానం

*అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.*



భారత ప్రధానిగా ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని రాజ్‌భవన్‌లో మూడోసారి ప్రమాణ స్వీకారం చేయనున్న నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలని మొండికుంట వాస్తవ్యులు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు మహబూబాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డికి ఆహ్వానం అందింది.ఆయనతో పాటు బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం న్యూఢిల్లీ చేరుకున్నారు.

## దేవమణికి దక్కిన గోవా ఐకాన్ ఇంటర్నేషనల్ అవార్డు

*అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.*




చదువు రానప్పటికీ తనకున్న పట్టుదలతో భక్తి గీతాలతోపాటు సినీ గీతాలను ఆలపిస్తూ,సమాజ సేవలందిస్తూ గుర్తింపుపొందిన మల్లెల మడుగు నివాసి తాళ్ళూరి దేవమణికి ఆదివారం గోవా ఐకాన్ ఇంటర్నేషన్ అవార్డు అందజేశారు.ఇప్పటికే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలో షిప్ అందుకున్న ఆమె గోవా అవార్డు పట్ల సంతోషం వ్యక్తం చేసింది.

## గూడ్స్‌రైలు ఢీకొని వ్యక్తి మృతి

*అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.*



ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన ఆదివారం మధ్యాహ్నం గొందిగూడెం పంచాయతీలో చోటుచేసుకుంది. స్థానికులు ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాల ప్రకారం గొందిగూడెం గ్రామానికిచెందిన సోడె సీతారాములు(55)శనివారం సాయంత్రం రైల్వేట్రాక్ ప్రక్కన మేకలు మేపుతుండగా మణుగూరు నుండి కొత్తగూడెంవైపు వెళ్ళే గూడ్స్ రైలు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో తలకు బలమైన గాయాలుకాగా బాధితుడిని వెంటనే మణుగూరు ఏరియా హాస్పిటల్‌కు తరలించి అక్కడినుండి మెరుగైన చికిత్సకోసం భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతిచెందాడని తెలిపారు.

## బీసీ వసతిగృహంలో చేరుటకు దరఖాస్తుల ఆహ్వానం

*అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.*



అశ్వాపురంలోని బీసీ వసతిగృహంలో చేరుటకు 3వ తరగతినుండి 10వ తరగతి వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని హాస్టల్ వార్డెన్ నర్సింహారావు తెలిపారు.హాస్టల్‌లో చేరిన విద్యార్థులకు నాలుగు జతల యూనిఫామ్‌లు ప్లేటు గ్లాసు ఉచిత పుస్తకాలు ఇంటిని మరపించే వసతులు కల్పించినట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్‌కార్డు కుల ఆదాయ ధృవీకరణపత్రాలతో నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో నేరుగా హాస్టల్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- జీడీపీ జాయతీ కార్యదర్శి సోడే వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :*



పినపాక ఏజెన్సీలోని కాచనపల్లిలో అటవీశాఖ అధికారులు తవ్వుతున్న కందకాలను వెంటనే నిలుపుదల చేయాలని, ఆదివాసీలను హక్కులకు దూరంచేసే అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని గోండ్వానా దండకారణ్య పార్టీ(జీడీపీ) జాతీయ కార్యదర్శి, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి సోడే వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీలు పోడు వ్యవసాయం చేస్తున్న భూములలో ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కందకాలు తవ్వుతున్నారని అన్నారు. ఆదివాసీ చట్టాలను అమలుచేస్తూ వారి అభిప్రాయాలను గౌరవిస్తూ ముందుకెళ్లాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులను ఉల్లంగిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొందరు అటవీశాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, ఎప్పటినుంచో పోడు చేసుకుంటున్న భూముల్లో కందకాలు తవ్వించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో జీడీపీ రాష్ట్ర నాయకులు వజ్జా జ్యోతిబసు, వజ్జా సురేష్, సోడె రవికుమార్, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

## 16న ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా సభ

**- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :*



ఈ నెల 16న ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా మహాసభను నిర్వహించనున్నట్లు ఈ మహాసభలో పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ హక్కుల పరిరక్షణ కోసం, మెరుగైన జీవనం కోసం కార్మికవర్గం పోరాడవలసిన పరిస్థితి ఉందన్నారు. బలమైన కార్మిక ఉద్యమాల నిర్మాణం కోసం మహాసభలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ నెల 16న మణుగూరు ఏరియా మహాసభ నిర్వహిస్తున్నట్లు ఏరియా కార్మికవర్గం అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ నాయకులు మల్సూర్, అశోక్, జానయ్య, సంజీవరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, నర్సింహారావు, త్రిమూర్తులు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయి

**- సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలే ప్రధానం**

**- మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :*



ప్రజలకు కావాల్సిన అన్నిరకాల మందులు ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని, సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలే ప్రధానమని, ప్రజలు ఆందోళన చెందకుండా అవగాహన పెంచుకోవాలని మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ అన్నారు. ఆయన ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడారు. వర్షాలు వస్తున్నందున సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలే ప్రధానమని, ప్రజలు ఆందోళనపడకుండా అవగాహన పెంచుకోవాలన్నారు. ఇప్పటికి మూడు మలేరియా కేసులు నమోదయ్యాయని, పినపాక మండలం నుంచి మలేరియా కేసులు వచ్చాయన్నారు. పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివారించవచ్చున్నారు. ఆస్పత్రిలో 9మంది డాక్టర్లు ఉన్నారని, ఆరుగురు ఎంబీబీఎస్ డాక్టర్లు, ముగ్గురు స్పెషలిస్ట్‌లు అందుబాటులో ఉన్నారన్నారు. అత్యవసరమైన మందులు అవసరమైతే బయటి నుంచి తీసుకువస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రతిరోజు 250 నుంచి 300ల వరకు ఔట్‌పేషెట్లు వస్తున్నారని అన్నారు. పాముకాటు, కుక్కకాటుకు అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతినెల 50వరకు ప్రసవాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఒక జనరేటర్ అవసరముందని అన్నారు. అంబులెన్స్‌కు డ్రైవర్ అవసరం కూడా ఉందన్నారు. ప్రజలు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జ్వరం, దగ్గు, విరోచనాలు, నీరసం, వాంతులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆస్పత్రికి రావాలన్నారు. అన్నిరకాల వైద్యపరీక్షలను ఆస్పత్రిలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :*



మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్ నందు 2011-12 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 13ఏళ్ల తర్వాత అందరూ ఒకే వేధికపై కలుసుకొని పాతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఏకష్టం వచ్చినా అందరం కలిసికట్టుగా ఉందామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, పటేల్, చారీ, నాగభూషణ్, రాంరెడ్డి, పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సంబరాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :*

మణుగూరు పట్టణంలో బీజేపీ, జనసేన, టీడీపీ, ఎమ్మార్పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఎన్డీఏ కూటమితో నరేంద్రమోడీ మూడవసారి ప్రధానమంత్రి అయిన నేపథ్యంలో ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. మణుగూరు పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంపన సీతారామరాజు, పున్నం భిక్షపతి, ఈసాల వెంకటేశ్వర్లు, బోగ చందర్‌రావు, ముత్యాల వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాసరావు, రమణయ్య, లింగంపల్లి రమేష్‌తో పాటు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పగిలిన మిషన్ భగీరథ పైపులు

### వృథాగా పోతున్న నీరు
### నాణ్యత లేని పైపులతో ఇక్కట్లు
### గుక్కెడు నీటి కోసం జనం కష్టాలు

*బోనకల్, జూన్ 09, ప్రభాతవార్త*

గుత్తేదారు డ్రైనేజీ కాలువ నిర్మాణంలో కల్వర్టు కింద పైపులు పగిలి నీరు వృథాగా పోవడం ప్రజలకు శాపంగా మారింది. నాణ్యత లేని పైపులు తరుచూ పగిలిపోతుండడంతో గుక్కెడు నీటి కోసం జనం అల్లాడుతున్నారు. పడుతున్నారు. మిషన్ భగీరథ పైపులైన్లకు లీకేజీలు ఏర్పడి రోజుల తరబడి తాగునీరు రాకున్నా అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని కలకోట ఎస్సీ కాలనీలో తెలుగు బాపిస్ట్ చర్చి దగ్గర డ్రైనేజీ కాలువ నిర్మాణంలో గుత్తేదారు నిర్లక్ష్యం వలన పైపులు ప్రొక్లైన్ పగలగొట్టగా వాటిని మరమ్మతు చేయకఉండా వదిలివేశారు. దీంతో కొంతకాలంగా నీరు వృథాగా అవుతుండడంతో స్థానికులు సరిగ్గా నీరు అందడం లేదని మండి పడుతున్నారు. అసలే వేసవి కాలం కావడంతో ఓ పక్క





విపరీతమైన ఎండలు, మరోపక్క తాగునీటి కష్టాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడితే తమ కష్టాలు తీరిపోతాయని భావించిన ప్రజల ఆశలు అడియాశలు అవుతున్నాయని, ఇంకోవైపు గ్రామాల్లో కరెంట్ సరఫరాలో అంతరాయం వలన ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పంచాయతీల్లో ఎల్‌టి లైన్ కింద చెట్లు తొలగించకపోవడంతో వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ప్రత్యేకాధికారుల పాలనలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సెక్రటరీలు స్థానికంగా నివసించకపోవడం వలన గ్రామాల్లో సమస్యలు పేరుకు పోతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలకు మిషన్ భగీరథ పైపులు లీకేజీ కారణంగా తరుచుగా మంచినీరు రావడం లేదని, దీనికి సంబంధించి పలు చోట్ల పైపులు పగిలి పోవడం, లీకేజీల్ని ఎల్ అండ్‌టి కంపెనీ సాంకేతిక సిబ్బంది ఎప్పటికపుడు మరమ్మతులు చేస్తున్నారు. అయినప్పటికీ నాణ్యత లేని నీటి పైపులు వాడడం వల్లే పదేపదే లీకేజీలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి పగిలిన పైపులకు మరమ్మతులు చేయించి తాగునీరు నాణ్యంగా సరఫరా చేయాలని కోరుతున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నీట్ ఫలితాలపై విచారణ జరిపించాలి

*బోనకల్, జూన్ 09, ప్రభాతవార్త*



వైద్యవిద్యలో ప్రవేశం కోసం బైపిసి చదివిన విద్యార్థి కల సాధించడం కోసం సంవత్సరం తరబడి లక్షలు వెచ్చించి కోచింగ్‌లు తీసుకుని పరీక్షకు సిద్ధం అవుతున్నారని, అలాంటి పరీక్షలు లీకేజీలు జరిగితే విద్యార్థులు ఆత్మస్థైర్యం దెబ్బ తింటుందని యంగల అమరయ్య అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింట్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై నీలి నీడలు కమ్ముకున్నాయి, పరీక్ష నిర్వహించిన తీరుపై పలు అనుమానాలు ఉన్నాయని తక్షణమే కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని విద్యావేత్త, దళిత మేధావుల ఫోరం కౌన్సిల్ బాధ్యులు యంగల అమరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్ష వల్ల దక్షిణాది రాష్ట్రాల పిల్లలకు అన్యాయం జరుగుతుందని, పర్సెంటేజ్‌కలిపి ర్యాంకును ఇవ్వడం కార్పొరేట్ విద్యను ప్రోత్సహించడమేనని అన్నారు.

ప్రభుత్వ విద్యారంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, తద్వారా ప్రభుత్వ కాలేజీలో చదివిన విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. మే 5న పరీక్ష నిర్వహించారని, జూన్ 4న ఫలితాలు ప్రకటించారని ఆ ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకే సెంటర్ నుంచి ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులు రావడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆయా రాష్ట్రాల సిలబస్‌కు అనుగుణంగా పరీక్ష నిర్వహించడం వల్ల ఎక్కువ మంది విద్యార్థులు ర్యాంకులు సాధిస్తారని, ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.

## సీఎంతో ముఖాముఖికి మర్లపాడు విద్యార్థిని

*మధిరరూరల్, జూన్ 9, ప్రభాతవార్త:*



పదిలో 10/10జీపీఏ మార్కులు సాధించిన మండల పరిధిలోని మర్లపాడు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని వడ్రెపు జయశ్రీకి హైద్రాబాద్‌లో సోమవారం జరిగే సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖీ కార్యక్రమానికి ఆహ్వానం అందినట్లు పాఠశాల హెచ్ఎం భీమ్‌రాజ్ తెలిపారు. హైద్రాబాద్ రవీంద్రభారతిలో సీఎంచే 10జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థులతో ముఖాముఖీ, సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వందేమాతర పౌండేషన్, జిల్లా విద్యాశాఖ నుంచి తమకు ఆహ్వానం అందిందని పేర్కొన్నారు.

## ముస్లిం ఐక్యసంఘం సమావేశం

*ఎర్రుపాలెం, జూన్ 9, ప్రభాతవార్త:*



ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మధిర, ఎర్రుపాలెం మండలాల ధార్మిక సభ ఆదివారం ఎర్రుపాలెంలోని సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ సమావేశంలో హజ్రత్ ఇబ్రహీం అలైహిసలాం జీవిత చరిత్ర, ఇస్లామిక్ విద్య యొక్క ప్రాముఖ్యత, అవసరం అనే అంశంపై ఉర్దూ హజరత్ మౌలానా, మొహమ్మద్ అర్షద్ అలీ, సాహెబ్ ఖాసీం, హజరత్ మౌలానా, మక్బూల్ అహ్మద్ సాహెబ్ సద్వి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నుంచి అధ్యక్షుడు ముజాహిద్, ఉపాధ్యక్షుడు జనాబ్ షేక్.హుస్సేన్‌సాబ్, ట్రెజరర్ జనాబ్ షేక్.మహ్మద్ గౌసుద్దీన్, గౌరవ సలహాదారుడు షేక్.నాగూల్‌మీరా, షేక్.గాలీబ్‌పాషా, షేక్.సైదులు, బాసిత్ అలీ, షేక్.రఫీ, షేక్.పెద్దమహబూబ్, షేక్.సైదులు, ఇస్మాయిల్, షేక్.సలాం, మహబూబ్, మధిర, ఎర్రుపాలెం మండలాల ముస్లిం ఐక్యసంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పథంలో ఆదర్శంగా
# నిలిచిన రాఘవాపురం గ్రామం

### మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంబోత్సవం

*చింతకాని, జూన్ 9, ప్రభాతవార్త :*

చింతకాని మండలంలో రాఘవాపురం గ్రామ పంచాయితీ మండల ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు తెలిపారు. ఆదివారం గ్రామంలో దొబ్బల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంగా గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన అల్లుడు చింతనిప్పు ప్రవీణ్, కుమారుడు దొబ్బల దినేష్ వారి ఇంటి దగ్గర ఏర్పాటు చేశారు. రూ. 2,50,000లు తో నిర్మించిన వాటర్ ప్లాంట్.... గ్రామంలోని ప్రజలందరికీ త్రాగునీటి సమస్య లేకుండా ఫ్లోరైడ్ భారీ నుండి కాపాడేందుకు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. అంతే కాకుండా రాఘవాపురం గ్రామంలో ప్రజలందరూ కూడా చైతన్యవంతులని చెప్పవచ్చు. ఊరుని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సర్పంచ్‌ని పార్టీలకతీతంగా కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఇలాంటి మంచి మనస్సున్నటువంటి ప్రజలు గ్రామంలో ఉంటే గ్రామాభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఆ కుటుంబాన్ని గ్రామ ప్రజలు అభినంధించారు. గ్రామంలో ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డవారు గ్రామానికి ఎంతో కొంత వివిధ రూపాలలో సహాయ సహకారాలు అందించాలని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొనపర్తి



గోవిందరావు, కొల్లి సీతయ్య, సింగారపు సత్యనారాయణ, అబ్బూరి మహేష్, దొబ్బల బాబు, దొబ్బల సీతారామయ్య, దొబ్బల నారాయణ, దొబ్బల మురళి, నున్నా మురళి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలి

*చింతకాని,జూన్ 9, ప్రభాతవార్త :*

మండల పరిధిలో 26గ్రామ పంచాయితీలో పనిచేస్తున్నటువంటి గ్రామ పంచాయితీ వర్కర్ల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఐఎఫ్టీయు ఖమ్మం జిల్లా ఏరియా కార్యదర్శి కె శ్రీనివాసులు ఆదివారం డిమాండ్ చేశారు. మండల పరిధిలో నాగులవంచ గ్రామ పంచాయితీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జూన్ 16 ఆదివారం ఐఎఫ్‌టీయు ఖమ్మం ఏరియా 5వ మహాసభను జయప్రదం చేయండి. గత 3సంవత్సరాలల్లో వేసిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్యక్రమాన్ని రూపొందించుకోవడానికి ఈ మహాసభలు జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ సభలకు గ్రామ పంచాయితీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను డ్రైనేజీని శుభ్రపరుస్తూ



రాష్ట్రంని ఆదర్శ రాష్ట్రంగా గుర్తింపు తెచ్చినటువంటి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తగదని వారికి గత 5నెలలు నుండి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే రిలీజ్ చేసి వారికి ఇవ్వాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీ వర్కర్స్‌ను ఐక్యపరిచి ఆందోళన నిర్వహిస్తున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షాకాలం సీజన్‌లో పారిశుధ్యం లోపించకుండా గ్రామాలను శుభ్రపరుస్తూ కృషి చేస్తున్నటువంటి కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని ఖమ్మం జిల్లాలో ఉన్నటువంఇ 3గురు మంత్రివర్యులు స్పందించి గ్రామ పంచాయితీ వర్కర్స్‌కు పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు మండల నాయకులు అమర్లపూడి అప్పారావు, ఆడపు కోటేశ్వరరావు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, బాష, జయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ మునిసిపాలిటీగా మధిర

### మధిర ఉజ్వల భవిష్యత్ మనందరి బాధ్యత
### రూ.128కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**మధిరరూరల్-ప్రభాతవార్త**

మధిర మునిసిపాలిటీని అభివృద్ధిలో ఓ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు, స్థానిక నేతలు సమిష్టిగా కృషిచేయాలని డిప్యూటీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంజిల్లా మధిరలోని తమ క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ అధికారులు, పాలకవర్గం, అఖిలపక్ష నేతలతో కలిసి మధిర మునిసిపాలిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రస్తుతం ఉన్న సమస్యలపై భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారు మధిర అభివృద్ధిని చూసేందుకు వచ్చేలా అంతా కృషి చేయాలని కోరారు. మధిర పట్టణానికి ఉజ్వల భవిష్యత్ ఉందని, అది మనందరి బాధ్యత, అభివృద్ధిని భారంగా భావించే వారిని వదిలించుకొనేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. కోడ్ ముగిసిన వెంటనే ఒక్కరోజు కూడా వృథా కాకూడదనే ఉద్దేశ్యంతో మధిర పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పాలన, అభివృద్ధి రెండింటిని గాడిలో పెట్టుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, మధిరకు పెద్ద ఎత్తున నిధులు వస్తాయన్న ఆశతో ప్రజలు ఉన్నారని, కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా రాజకీయ పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకుగానూ రూ.128కోట్లు కేటాయిస్తూ ఇప్పటికే జీవో విడుదలైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వెంటనే టెండర్లు పిలిచి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. విద్యా, వైద్యం, శానిటేషన్, తాగునీరు, విద్యుత్ ఇలా ఏ విషయంలోనైనా మధిర పట్టణంలో ఇబ్బంది ఉండదన్న భరోసా కల్పించాలన్నారు. అధికారుల పనితీరుపై ప్రతినెలా సమీక్ష చేస్తానని, నిర్లక్ష్యంగా ఉంటే వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మునిసిపాలిటీలో వాహనాలకు జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలుచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ మొండితోక లత, కౌన్సిలర్లు, పలుశాఖల అధికారులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. అనంతరం మధిరలోని వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను పరిశీలించి వ్యాపారులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# మాది ప్రజా ప్రభుత్వం.. పైరవీలకు తావులేదు..

### తిరుమలాయపాలెం పర్యటనలో మంత్రి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, జూన్ 9, ప్రభాతవార్త:**

మాది ప్రజాప్రభుత్వమని ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలకు తావులేదని తెలంగాణ రెవిన్యూ,గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అక్రమ పద్దతిలో ప్రభుత్వ పథకాలు పొందిన వాటిని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికే పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం, రమణతండా, బీసరాజుపల్లి, వెదుళ్లచెర్వు, పిండిప్రోలు, తెట్టలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డిగూడెం, అజ్మీరాతండా, జల్లెపల్లి, జోగులపాడు, హైదర్‌సాయిపేట, పడమటి తండా, పాతర్లపాడు, గోల్‌తండా, చంద్రుతండా, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, కుక్కలతండా, మేకల తండా, దమ్మాయిగూడెం తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కష్టఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజక వర్గంలో అర్హులైన వారందరికి ఇళ్ల స్థలం, ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. రెవిన్యూ అధికా రులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కానీ భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఇళ్లపై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. ఈ పర్యటనలో మంత్రితో పాటు ఎంపిపి వైస్ ఎంపిపి జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### ప్రశాంతంగా గ్రూప్-I పరీక్షలు



**ఖమ్మం, జూన్ 9, ప్రభాతవార్త:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తున్న పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆర్జెసి కళాశాల క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్,సెయింట్ జోసఫ్ హైస్కూల్ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వెస్ట్ హైస్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలను కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్ష సెంటర్‌లో హాజరైన అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకొని, అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసే విధంగా సమయం తెలిసే విధంగా ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షకు మొత్తం 18403 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 13855 మంది విద్యార్థులు హాజరుకాగా, 75.28శాతం హాజరు నమోదు అయినట్లు, మిగిలిన 4548 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాలేదని తెలిపారు. పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ పర్యవేక్షణలో హైద్రాబాద్ నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జెఎన్టి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ దుర్గారావు, ప్రవీణ్‌కుమార్, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజ్‌కుమార్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్‌ను అందించారు.



# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన గాయని మాలతి నాయుడు

### 32గంటలపాటు సుదీర్ఘగాన లహరి

**ఖమ్మం కల్చరల్, జూన్ 9, ప్రభాతవార్త:**

ఖమ్మంకు చెందిన గాయకురాలు వంజ మాలతి నాయుడు 32గంటలసుదీర్ఘగానాలహరి నిర్వహించి జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సాధించింది. 32గంటలపాటు 32 మంది గాయకులతో సుదీర్ఘగానాలహరి భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించి ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లావుడియా జీవన్‌లాల్ స్వర మధురిమ కల్చరల్ ఈవెంట్స్ అధ్యక్షుడు ఇసనపల్లి నగేష్ ఖమ్మంతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి గాయని గాయకులు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియా కో-ఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్, వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ కో-ఆర్డినేటర్, 30 గంటల నాన్‌స్టాప్ సింగర్ ఇంటర్నేషనల్ రికార్డ్ హోల్డర్ డా.నాగశ్రీ, తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్, ఖమ్మం యడ్ల శ్రీనివాసరావు,నాగబత్తిని రవి, జుజ్జు వెంకటేశ్వర్లు, ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ పోటీలు

### -లోకల్ టాలెంట్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్
### విజేతగా దేవరపల్లి, రన్నర్‌గా చర్ల సీసీప జట్టు

**చర్ల ప్రభాతవార్త:**



స్థానిక క్రీడాకారుల్లో ఉన్న నైపున్యాన్ని వెలికితీసేందుకు వారం రోజులుగా గడింకోట క్రీడా మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు ముగిసాయి. ఫైనల్ మ్యాచ్ దేవరపల్లి చర్ల సీసీప జట్ల మధ్య ఆదివారం జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదటిగా బ్యాటింగ్ చేసిన దేవరపల్లి టీం 8 ఓవర్లు ముగిసే సమయానికి 62 పరుగులు చేసింది. 63 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన చర్ల సిసిప జట్టు కేవలం 36 బంతులకే ఆలౌట్ అయింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన జగదీష్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ టోర్నీలో విన్నర్స్‌కి షీల్డ్ తోపాటు రూ.15వేలు నగదును, రన్నర్స్‌కి రూ.8వేలు షీల్డ్‌ను అందజేసారు. టోర్నీలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఫెయిర్ ప్లే అవార్డు దేవరపల్లి టీమ్ గెలుచుకుంది. వీరికి షీల్డ్ తోపాటు 1000 నగదును అందించారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా పాలెం నవీన్ నిలవగా బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా శివ, బెస్ట్ బౌలర్‌గా ప్రణయ్ నిలిచారు. క్రీడా పోటీల విజయవంతానికి ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ మనీని కొత్తపల్లి రామాంజనేయులు శేశెట్టి రాజా, ఈర్నీ గీతా కృష్ణమోహన్‌లు అందజేశారు. బహుమతి ప్రధానోత్సవానికి కొత్తపల్లి రామాంజనేయులు కోసరాజు రాజా, కమిటీ సభ్యులు శ్రీకాంత్, షారుక్, కోఫ్లి, లోమిత్, ప్రవీణ్, క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూమి పండుగకు ఆదివాసులు సిద్ధం....



**కారేపల్లి, జూన్ 9, ప్రభాతవార్త :**
వ్యవసాయ సీజన్ ఆరంభానికి ముందుగా తాము సాగు చేస్తున్న భూముల్లో పంటల దిగుబడి అధికం కావాలని భూమాతను వేడుకుంటూ తమ సాంప్రదాయాలకు అనుగుణంగా అనాధిగా వస్తున్న ఆచార వ్యవహారాలను గుర్తు చేస్తూ నిర్వహించే ఆదివాసీల భూమి పండుగ వేడుకలు సింగరేణి మండలం గేటు రేలకాయలపల్లిలో



ప్రారంభమైయ్యాయి. ఆదివాసులు నిర్వహించే తొలి పండుగ భూమి పండుగ వారి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ పండుగను ప్రతి ఏడాది జూన్ మొదటి వారంలో ప్రతి ఆదివాసీ గ్రామాల్లోని నిర్వహిస్తారు. 3 నుంచి 5రోజుల పాటు ఈ పండుగ సాగుతుంది. పండుగ వేడుకల్లో భాగంగా ముందుగా మహిళలు గర్భాలు వద్ద బిందెలతో నీళ్ళు పోస్తారు. ఈ సమయంలో భూమి పండుగను ఉదాహరిస్తూ రేల పాటలు అలపిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఏపీలో విలీనమైన చింతూరు వీరాపురం, కూనవరం, ఎట్టపాక మండలాల్లోని ఆదివాసీ గ్రామాల్లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. కానీ ఈ ఏడాది ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గేటు రేలకాయలపల్లి గ్రామంలో ఆదివాసీ గ్రామ పెద్దలు నాయకులు ఊరు అందరి సమక్షంలో కృషిగా మనసు పూర్తిగా సంతోషంగా ఈ రోజు భూమి పండుగ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌ను పరామర్శించిన విశ్వహిందూ పరిషత్ జిల్లా బృందం



**కారేపల్లి, జూన్ 9, ప్రభాతవార్త :**
కారేపల్లి మండల కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ సభ్యురాలు కొమ్ము లలిత ఉపేందర్ దంపతుల కుమారుడు కొమ్ము శ్రీకాంత్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడి కాలు విరిగింది. ఈ విషం తెలుసుకున్న తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి సత్యంజీ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణతో పాటు జిల్లా బృందం అందరూ ఆదివారం లలిత ఇంటికి వచ్చి శ్రీకాంత్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు యాక్సిడెంట్ ఏలా అయింది...? అనే విషయాన్ని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారి కుటుంబానికి ఖమ్మం జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, 25కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు జంగా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 20వసంతాల వేడుక



**కారేపల్లి, జూన్ 9, ప్రభాతవార్త :**
కారేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2003-2004విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకొని 20వసంతాల వేడుకను ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, ఎవరెవరు ఇప్పుడు ఎక్కడెక్కడ ఉంటున్నారు...? ఏం చేస్తున్నారు...? వంటి విషయాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకోవడంతో పాటు తాము పాఠశాలలో చదువుకునే రోజుల్లో జరిగిన సరదా సంఘటనలను, చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. తమ అభివృద్ధికి కారణమైన ఉపాధ్యాయులను వారు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మీయ ఆలింగనాలు, సరదా కబుర్లు అనంతరం అందరూ కలిసి మధ్యాహ్నం కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు ముగించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు వీరభద్రం, ఆలిం, మురళి, ప్రసాద్, సుధాకర్, సంపత్, సత్యం, రాజు, నూర్జహాన్, కరుణ, స్వాతి, హేమ, ఉమా, సురేష్, నాగాచారి, సమీర్, నాగరాజు, శివరాణి, రాధిక, సరిత, ఉపాధ్యాయురాలు రామయ్య, ఝూన్సీ, ఝాన్సీ, భారతి, బ్రహ్మరెడ్డి, విజయ్, కుమారి, శ్రీలత, ఉమా, శ్రీనివాసరావు, భీమవరపు శ్రీనివాసరావు, విజయ్, కుమారి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలు పరిష్కరించాలని మంత్రి పొంగులేటికి వినతి

**కారేపల్లి, జూన్ 9, ప్రభాతవార్త :**



రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు గత ప్రభుత్వంలో కారేపల్లి మండలంలో పరిష్కరింపబడని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి అతి త్వరలో మండల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. అనంతరం మంత్రిని కలిసిన వారిలో నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర (సంత) దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీనునాయక్, గేట్ రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ సక్రాం నాయక్, నునావత్ గన్యా, తొగర శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా గ్రూప్ I పరీక్ష

**ప్రభాతవార్త, సూర్యాపేట:**
సూర్యాపేట, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో ఆదివారం గ్రూప్ 1 ప్రిలిమనరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆయా ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యాలను కల్పించారు. సూర్యాపేటలోని 32 పరీక్షా కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులకుగాను 7734 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 1991 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. 79.53 శాతం నమోదయింది. కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూర్యాపేటలో ప్రతిభ జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు తెన్నులను పరిశీలించారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## రామోజీరావుకు ఘన నివాళులు





**వైరా, జూన్09,ప్రభాతవార్త:**
ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి చెందిన సందర్భంగా వైరా కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమ్మజన సేవా సమితి అధ్యక్షులు చింతనిప్పు వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, సూర్యదేవర శ్రీధర్, శ్రీరామనేని విజయభాస్కర్, కర్నాటి హనుమంతరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, చావా శ్రీనివాసరావు, పొదపాటి నాగేశ్వరరావు, ఏనుగు హనుమంతరావు, సూర్యదేవర శ్రీమంతు, మాదపాటి కిషోర్, బండారుపల్లి రవి, తోటకూర శ్రీకాంత్, పర్చూరు రాము, ఏనుగు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు నాయకులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో చెరుకూరి చలపతిరావు, మన్నేపల్లి ప్రదీప్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 12 న వైరాలో తెలంగాణ ఉద్యమ ఉద్యమకారుల సమ్మేళనం



**వైరా, జూన్09,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర రాజకీయ జెఏసి చైర్మన్ కోదండరాం ముఖ్య అతిధిగా జరుపుతున్నారని తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం సభను జయప్రదం చేయాలని జెఏసి నాయకులు కె.అర్జున్‌రావు, పూర్ణకంటి రామారావు పిలుపునిచ్చారు. ఆదివారం వైరాలో విక్రమ్ భవనంలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభ సన్నాహక సమావేశం సంగమేశ్వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానల మెంతో ఆ నల్లని ఆకాశంఒల కానరాని భాస్కరులెందరో అన్న తెలంగాణ మహాకవి దాశరధి కృష్ణమాచార్య ఆవేదన సాక్షిగా 1969లో తొలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మొదలుకొని 2014 వరకు మలిదశ ఉద్యమాల్లో వేలాది మంది అమరులయ్యారని అన్నారు. దశాబ్దాల ఆంధ్రా వలస పాలకుల దోపిడి పాలనతో సాగునీరు లేక నోళ్ళు తెరిచిన బీళ్ళతో తెలంగాణ నేల తల్లి ఎడారిగా, ఆ తల్లి బిడ్డలు ఆకలితో అస్థిపంజరాలయిండ్రని, నీళ్ళు నిధులు, నియామకాలు అన్న నినాదమే ఊపిరిగా మలిదశ ఉద్యమం మరింత ఉధృతంగా దీర్ఘకాలికంగా కొనసాగిందన్నారు. జూన్12న వైరా పట్టణంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెఏసి నాయకులు ఒర్సు శ్రీను, యలదండి బాబు, పాశం అప్పారావు, సీతారాములు, కళాకారులు గద్దం లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**
సూర్యాపేట లో ఆదివారం జరిగిన గ్రూపు 1 పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ రాహుల్ హెగ్డే పర్యవేక్షణలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

# గంగమ్మ జాతరలో మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గంగమ్మ జాతరను గ్రామంలోని యాదవులందరూ ఆదివారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు భారీ ఎత్తున బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో వెళ్ళి గంగమ్మకు మొక్కులు చెల్లించారు. ప్రతి ఏటా ఇదే నెలలో గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి యాదవ కుటుంబం భక్తి ప్రవత్తులతో అమ్మవారికి గొర్రెపోతులను బలి ఇచ్చి మొక్కులు





చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు కుటుంబంతో సహా పాల్గొన్నారు. అనంతరం మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.....

ప్రతి సంవత్సరం గ్రామంలో ఈ జాతర



ఉత్సవంను జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుందని గంగమ్మకు మొక్కులు చెల్లించడం వలన వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పాడి పంటలుతో గ్రామం సుభిక్షంగా సస్యశ్యామలంగా ఉంటుందనే నమ్మకంతో దశాబ్దాలుగా ఈ ఉత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. గ్రామాలు పాడిపంటలతో కళకళలాడాలని, గ్రామంలో ప్రశాంత జీవనం ఏర్పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాయిగూడెం మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లిఖార్జునరావు, మేకల మహేష్‌బాబు, సోమనబోయిన మల్లిఖార్జున్, లక్ష్మీనారాయణ, చింతల వెంకయ్య, చింతల చిన్న వెంకటేశ్వర్లు, అరిపిన్ని ఫారెస్ట్ వెంకటేశ్వర్లు, అల్లిక బక్కయ్య, కేతబోయిన రాంబాబు, ఎర్రగడ్డ వెంకటేశ్వర్లు, ఎర్రగడ్డ ఉపేందర్, అర్వలాల్ కృష్ణ, సోమయ్య, అరవబాబు, అరిపిన్ని అశోక్, వెంకట్రావు, మేకల అన్నపూర్ణ, నాగలక్ష్మి, కమలమ్మ, ధనలక్ష్మి తదితర యాదవ బంధు మిత్రులు పాల్గొన్నారు.

# ఉచిత నెలనెలా వైద్య శిబిరం విజయవంతం

**నేలకొండపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:**
అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు ఉచితంగా నిర్వహించిన 18వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 193 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కొల్లి అనుదీప్ (ఎండి జనరల్), ఎముకలు, కీళ్ళ ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ మేదరమెట్ల అనిల్‌కుమార్ రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ శిభిరంలో 124 మందికి బిపి, షుగర్ జనరల్ వైద్య సేవలను అందించారు. అలాగే, కీళ్ళు, ఎముకలకు సంభందించిన రోగులు 42 మందికి వైద్య సేవలను అందించారు. అంతేకాక, శరత్ మాక్సి జన్ విజన్ వారిచే 27 మందికి కంటి వైద్య పరీక్షలు చేసారు. షుగర్, గ్యాస్, బిపి రోగులకు వంద రూపాయలకే నెలకు సరిపడా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎన్‌జిఆర్ సేవా కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఉద్యమాలకే పరిమితం కాకుండా అనేక సామాజిక సేవా



కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి విశేషంగా స్పందన లభించిందని ఆయన చెప్పారు. వైద్య శిభిరంను విజయవంతం చేసిన వైద్యులు, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిభిరంలో గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎస్‌కే. తానీషా, వసుంధర ఒకేషనల్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్థులు రోగులకు ఇతరత్రా సేవలతో పాటు మందులు పంపిణీ, రక్త పరీక్షలు చేసారు. ఈ శిభిరంలో పేషెంట్‌లకు మాటూరి శేషగిరిరావు, సుగుణ దంపతులు అల్పహారం



అందచేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, సేవా కమిటి బాధ్యులు, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు మంకెనపల్లి నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, ఏలూరి కోదండరామారావు, ఎస్‌కే. జమాల్, ఎస్‌కే. రహీం, కర్రి రఘు, కొంగర నారాయణరావు, వల్లంచెట్ల భాస్కరరావు, సామాల మల్లిఖార్జునరావు, డి. నాగేశ్వరరావు, బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## కలప ఆన్‌లైన్ పర్మిట్ విధానాన్ని మార్చాలి - సామిల్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మలపల్లి ధనేశ్వరరావు

**కొత్తగూడెం, జూన్ 9 - ప్రభాతవార్త:**
కలప ఆన్‌లైన్ పర్మిట్ విధానాన్ని మార్చివేయాలని సామిల్లు, టింబర్ డిపో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, జిల్లా కోశాధికారి డీకే శ్రీనులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మేదరబస్తీలోని శంకర్ సామిల్లులో సామిల్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆన్‌లైన్ పరినమట్ విధానం వల్ల సామిల్లు, టింబర్ డిపోలలో కలప విక్రయాలకు ఇబ్బంది కర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.



కలప కొనుగోలు దారుల పేరున ఆన్‌లైన్ పర్మిట్ జారీ చేయాలంటే ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. సుదూర ప్రాంతాల్లోని కలప కొనుగోలు దారులు మిల్లుల వద్దకు వచ్చి ఆన్‌లైన్ పర్మిట్ జారీ చేశాక అధికారులు ఆన్‌లైన్ పర్మిట్ జారీ చేసే అవకాశం ఉండదన్నారు. దీనివల్ల వినియోగదారుడు సామిల్లు నిర్వాహకుడు ఇబ్బంది పడాల్సి వస్తుందని, ఈ ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ సమావేశంలో సామిల్లుల నిర్వాహకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎంజెపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కామేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:**
కామేపల్లి మండల పరిధిలోని ఎంజేపల్లి జడ్పీఎస్ఎస్ లో 2004-05 10వ, తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ముచ్చర్ల వెంకటలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి యొక్క మధుర జ్ఞాపకాలను, స్నేహితులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. అదే విధంగా స్నేహితులు వారి వారి కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమానికి హాజరై వారి పిల్లలతో సరదాగా ఆటలు ఆడుకుంటూ ఉపాధ్యాయులతో విలువైన విషయాలను షేర్ చేసుకుంటూ వారి గత మధురస్మృతులను నెమర వేసుకుంటూ చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు కర్నాటి నరేష్, గోపీచంద్, ఉదయ్, కోటేశ్వరరావు, అనిల్‌కుమార్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, అనిల్ తదితరులు నిర్వహించారు.

## ఆంజనేయస్వామి ఆలయం వద్ద మంచినీటి బోరుకు మరమ్మత్తులు



**కామేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం రుక్కితండా పంచాయితీ పరిధిలోని బండిపాడు స్టేజీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద మంచినీటి హ్యాండ్ పంపుకు ఆదివారం మరమ్మత్తులు నిర్వహించారు. పంచాయితీ స్పెషలాఫీసర్, పంచాయితీ కార్యదర్శి సారధ్యంలో మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ మంచినీటి బోరుకు రిపేరు పనులు నిర్వహించారు. దీంతో భక్తులకు, ప్రయాణీకుల మంచినీటి ఇబ్బందులు తొలగిపోయాయి.

## స్కైజిమ్ 5వ వార్షికోత్సవం

**చుంచుపల్లి, జూన్ 9 - ప్రభాతవార్త:**
మండలంలోని విద్యానగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన స్కై జిమ్ 5వ





వార్షికోత్సవం సందర్భంగా వివిధ కేటగిరిల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ముఖ్య అతిథిగా పాలొనగని బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇంత మంచి స్కై జిమ్ నిర్వహిస్తున్న నిర్వాహకుడు గండూరి జయప్రకాష్‌కు కృతజ్ఞతలు, జిమ్ నిర్వహన అంతా తేలికైన విషయం కాదు అని, ఎంతో కష్టంతో వ్యయ ప్రయాసంతో కూడుకున్న వ్యవహారం అన్నారు. యువతకు, మానసిక ఆరోగ్యంతో పాటు జీవితంలో ప్రతీ మనిషి ఒక గంట పాటు వ్యాయామం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని ఆరోగ్యంతో పాటు శరీరం మంచి ఆకారం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ తులసి, సిబ్బంది పాల్గొన్నారు.





## ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:*

ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కొత్తకొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ వెల్లడించారు. విద్యార్థులు, నిరుద్యోగులు, గృహిణులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు ఈఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం నేలకొండపల్లి నందు శ్రీశ్వేత కంప్యూటర్ ఇన్సిస్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ సంస్థను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వల్లాల రాధాకృష్ణ మాట్లాడుతూ శిక్షణ పూర్తి అయిన తర్వాత అభ్యర్థులకు సర్టిఫికెట్‌లను అందచేస్తారని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నేతలు



*నేలకొండపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ మనుమడి బారసాల నామకరణ కార్యక్రమంకు సిపిఎం జిల్లా నేతలు హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. స్థానిక పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ కుమార్తె, అల్లుడు నర్మద, వినీత్‌సాయిల కుమారుడి బారసాల నామకరణంకు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహారావు, ఏటుకూరి రామారావు, అమిరబోయిన భిక్షమయ్య, బెల్లం లక్ష్మీ, సైదమ్మ తదితరులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, దోసపాటి చంద్రశేఖర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

## రామోజీరావు మృతికి ఉన్నం నివాళి

*నేలకొండపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:*

ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ డాక్టర్ చెరుకూరి రామోజీరావు ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య తీవ్ర సంతాపం తెలిపారు. ఆదివారం నేలకొండపల్లి లోని తన ఇంట్లో స్వర్గీయ చెరుకూరి రామోజీరావు చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో ఉన్నం వెంకయ్య మాట్లాడుతూ తెలుగు పత్రికా రంగానికి చెరుకూరి రామోజీరావు ఎనలేని సేవలను అందించారని ఆయన చెప్పారు. తాను నమ్మిన విలువలు, సిద్ధాంతం కోసం మీడియా ప్రపంచం లో ఆయన సాగించిన ప్రయాణం అసామాన్యమైన ఆయన చెప్పారు. రామోజీరావు ఆత్మశాంతి కలగాలని ఆయన భగవంతుడిని ప్రార్ధించారు. ఈకార్యక్రమంలో పలువుర స్వాతంత్ర్య సమరయోధులు, పాల్గొన్నారు.

## మిత్రుడికి సహచరుల ఆర్ధిక సహాయం

*చిట్యాల, జూన్ 9, ప్రభాతవార్త*

మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన ఐలాపురం రవీంద్ర చారి కూతురు వైష్ణవి (16) లుకేమియా వ్యాధితో ఇటీవల మృతి చెందింది. రవీంద్ర చారినీ ఆర్ధికంగా ఆదుకునేందుకు సహచరులు (1998–99) బ్యాచికి చెందిన పూర్వ విద్యార్థులు ఉపక్రమించారు. ఈ మేరకు ఆదివారం రూ. 30 వేల ఆర్ధిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సహచర మిత్రులు ముద్దుల రాజిరెడ్డి, జినుకల సతీష్, గడ్డి రాజేందర్, తిరునహరి రణధీర్, అజ్మీర శ్రీనివాస్, మహేందర్, బోళ్ల సతీష్, విజేందర్, గొడుగు విజేందర్, గుజ్జుల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరసు మరణాలతో ఓ కుటుంబంలో తీవ్ర విషాదం



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త9:*

పట్టణంలోని 3 వార్డు ఎన్జీఓ కాలనీలో నివాసం ఉంటున్న కటకం రాజేష్(43) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కొత్తగూడెంలోని ఓప్రయివేట్ పాఠశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న రాజేష్ మొదట తల్లి కళావతి మరణంతో ఇల్లందుకు వచ్చారు. అయితే తల్లి కర్మఖాండల అనంతరంవారం రోజుల వ్యవధిలోనే తండ్రి లక్ష్మినారయణ మృతిచెందారు. దీంతో రాజేష్ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఇద్దరి మరణాల నుంచి కొలుకోకముందే మృత్యుదేవుడు అ కుటుంబంపై కక్షకట్టి ఏకంగ అ కుటుంబానికి పెద్దకుమారుడైన రాజేష్‌ను బలి తీసుకుంది. దీంతో అ కుటుంబంలోతీవ్ర విషాదం నెలకొంది. అ ప్రాంతంలో సైతం విషాదంతో నిండిపోయింది. ఒకే కుటుంబంలో 45 రోజల వ్యవధ్దిలో ముగ్గురు మరణించటం పలువురినికంట తడిపెట్టించింది. ఇదిఇలా ఉండగ తండ్రి రాజేష్‌కు తన కుతురు తలకొరిపెట్టింది.

## ఏ ఎన్నికైన కాంగ్రెస్‌దే విజయం



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త9:*

తెలంగాణలో ఇప్పుడు ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్‌దే విజయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా బలరామ్‌నాయక్, ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్నగెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయాలను బట్టి చూస్తే ప్రజల్లో కాంగ్రెస్‌కు ఉన్నఆదరణ ఇట్టే అర్ధమైతుందన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ విజయం సాధిస్తుంన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పరీక్ష రాస్తున్న ఆశావాహులందరికీ మంచి జరగాలి

*కల్లూరు, జూన్ 09, ప్రభాతవార్త*



తెలంగాణలో తొలి గ్రూప్–1, ప్రిలిమ్స్ పరీక్ష రాస్తున్న ఆశావాహులందరికీ మంచి జరగాలని కోరుతూ సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిందే నిరుద్యోగుల పోరాటాల వలన అని, అలాంటి రాష్ట్రంలో పది సంవత్సరాల తరువాత గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చి రెండు సార్లు పరీక్ష రాయించి, పేపర్లు అమ్ముకుని, కనీసం బయోమెట్రిక్ తీసుకోకుండా నిరుద్యోగుల సమయం, డబ్బు, వయసుని దొంగలించి, రాష్ట్రం ఎందుకు వచ్చింది అని వాళ్ళు బాధపడేలా, వారి ఉసురుపోసుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి మీ కాంగ్రెస్ ప్రభుత్వంని ఏర్పాటు చేసుకున్న మీ అందరికి అంతా మంచి జరగాలని, సంతోషంగా పరీక్ష రాయాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాగమయి తెలిపారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## హక్కులు,చట్టాల సాధన కోసం పోరాటం చేస్తాం: గుమ్మడి



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త9:*

ప్రభుత్వరంగ సంస్థల్లో పర్మినెంట్ కార్మికుల సంఖ్యను తగ్గించి కాంట్రాక్టు కార్మికుల సంఖ్యను పెంచి వారిని శ్రమ దోపిడికి గురిచేస్తున్నాయని మాజీఎమ్మెల్యే, ఎన్డీ రాష్ట్ర నాయకుడు గుమ్మడి నర్సయ్య అన్నారు. ఆదివారం చంద్ర కృష్ణమూర్తి విజ్ఞనా కేంద్రంలో మల్లెల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఇఫ్టూ మహసభలో అయన ముఖ్యఅతిధిగా హాజరై మట్లాడారు. గత కార్మికులు, అప్పటి సంఘాలు



పోరాడి సాధించిన హక్కులు, చట్టాలను నేటి పాలకుకాలరాస్తున్నరన్నారు. పర్మినెట్ కార్మికులు చేయాల్సిన పనిని కాంట్రాక్టు కార్మికుల చేత చేయించుకుంటు శ్రమదోపిడికి గురిచేస్తున్నట్లు ఆరోపించారు. దేశ అత్యున్నతన్యాయస్థానం కనీసవేతన చట్టం అమలు చేయాలని తీర్పునిచ్చిన్నప్పట్టికి దీన్ని అమలుచేయటంలో పూర్తిగ విఫలం చెందాయన్నారు. పాలకుల, సంస్థల యాజమానుల కుట్రలను తిప్పకొట్టేందుకు కార్మికులందరు ఐక్యంగ పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిఇలా ఉండగ సభ ప్రారంభానికి ముందుఇఫ్టూ జిల్లా ప్రధానకార్యదర్శి యాకుబ్‌షావలి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ, ఎన్డీ నాయకులు పాలల్గొన్నారు.

## చర్చలతో బొగ్గు రవాణ సమస్య పరిష్కారం



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త9:*

గత కొన్నిరోజులుగా కొయ్యగూడెం నుంచి ఇల్లందు సీఎస్‌పీకి బొగ్గు రవాణ విషయంలో వివాదం తలెత్తింది. ఈ వివాదానికి ఎట్టకేలకు ఆదివారం తెరపడింది. టెండర్ దక్కించుకున్న యజమానికి టెండర్ దక్కని వారికి బొగ్గు రవాణ విషయంలో సమస్య తలెత్తటంతో 45 రోజులుగా రవాణ నిలిచిపోయింది. ఈ సమస్యను పరిష్కరించటానికి సింగరేణి యాజమన్యం జీఎం జాన్ ఆనంద్ చోర తీసుకోని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో టెండర్‌దారులు, యునియన్‌నాయకులు సింగరేణి గెస్ట్‌హౌజ్‌లో చర్చలు జరిపారు. ఈ చర్యలు ఫలిచినట్లు వారు ప్రకటించారు. త్వరలో రవాణ ప్రారంభించన్నుట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో అధికారులు, లారీ ఓనర్స్ ఆసోసియోషన్, యునియన్ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి





*దమ్మపేట రూరల్ ,జూన్ 9 ప్రభాతవార్త*

మండలపరిదిలోని అంకంపాలెం లో స్థానికంగా ఉన్న ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించడానికి సకల సౌకర్యాలను ఐటిడిఏ ద్వారా పివో ప్రతీక్ జైన్ ఏర్పాటు చేశారని, పదవ తరగతిలో ఇప్పటివరకు వందశాతం ఫలితాలను సాధిస్తున్న అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థినిల ప్రవేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 వతేదీనుండి ప్రతి రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో గిరిజన విద్యార్థినిలు వివిధ ప్రాంతాలనుండి వచ్చి ఈ పాఠశాలలో అడ్మిషన్లు పొందుతున్నారని అన్నారు. ఇప్పటికే పరిమితికి మించి అడ్మిషన్లు వస్తున్నాయని, వాటిలో నాణ్యత గల విద్యార్థినిలను తీసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆశ్రమ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, కార్పోరేట్ స్థాయి పాటశాలలకంటే మెరుగైన హాస్టల్ వసతి సౌకర్యాలు, ఉచితంగా పుస్తకాలు, నోట్స్ లు, దుస్తులు, మనోవికాసాభివృద్ధికోసం ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు, అందుబాటులో ఉంటాయన్నారు. అదేవిధంగా ప్రత్యేకంగా సైన్స్ ల్యాబ్, వేధిక్ గణిత్ తరగతులు,ప్రతిరోజు యోగా తరగతులు, పదవతరగతి విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంచే ప్రత్యేక తరగతులు, శిక్షణా కార్యక్రమాలు,విశలమైన క్రీడా మైధానంతో ఇన్ని వసతులు ఉన్న పాఠశాల లో గిరిజన విద్యార్థినిలకు చక్కని విద్యాభోదన జరుగుతుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా వరసగా పదవతరగతిలో వందశాతం విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధిస్తున్నారంటే ఈ పాఠశాలలో ఉండే ప్రత్యేక క్రమశిక్షణ తప్ప మరేదీ కాదన్నారు. 3వ తరగతి నుండి 10 వతరగతి వరకు అవసరమైన గిరిజన విద్యార్థినిలు ఇక్కడ చదువుకోవాలని, ఐటిడిఏ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నామమాత్రంగా మరమ్మత్తు పనులు-వర్షం పడితే ఆగేనా.!





## ముక్కున వేలేసుకుంటున్న ప్రజలు!!

*దమ్మపేట, జూన్ 9 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలోని శివాలయం సమీపంలో కోతుకు గురైన రోడ్డు మరమ్మత్తు విషయంలో అధికారులు తీరు ముక్కున వేలేసు కునే పరిస్థితి ఏర్పడింది. కోతకు గురైన రోడ్డును, ఆయకట్టు ప్రాంతంలో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయాల్సి ఉండగా నామమాత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. విషయానికి వస్తే శివాలయం సమీపంలోని పేరంటాల చెరువుకు చెరువుకు మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీగా వరద నీరు చేరి గండి పడింది. అంతే కాకుండా సమీపంలో గల రోడ్డు భారీగా కోతకు గురైంది. ఈ దుస్థితిపై ప్రభాతవార్తలో ప్రమాదం ముంచుకొస్తున్నా పట్టింపేది అనే శీర్షికన ప్రచురించడం జరిగింది. నెలలు గడుస్తున్నా వాటి మరమ్మత్తులు ఊసే ఎత్తక పోవడంతో అధికార యంత్రాంగం తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులు రెండు రోజుల క్రితం ఈ రోడ్డు కోతకు గురైన ప్రాంతంలో మట్టిపోసి వదిలేశారు. ఎంతో బాధ్యతగా పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పూర్తిస్థాయిలో పనులు చేపట్టాల్సి ఉండగా తూతూ మంత్రంగా మట్టిపోసి వదిలేయడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క చెదురు మదురు వర్షాలు పడుతుండగా ఓ మోస్తరు స్థాయిలో వర్షాలు పడితే ఈ మట్టి ఆగే పరిస్థితి లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమై ఖరీఫ్ సాగుకు సన్నద్ధం అవుతున్న ఆయకట్టు రైతులు పంటలు వేయాలా వద్ద అన్న మీమాంసలో ఉన్నారు. అంతే కాకుండా చెరువుకు పడిన గండిని కూడా పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి పూడ్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకుంటే ఆయకట్టు రైతులు బిక్కుబిక్కు మంటూ పంటలు సాగు చేసే పరిస్థితి నెలకొంది. కాస్త వర్షానికే కొట్టుకుపోయే పరిస్థితి ఉన్న ఈ తూతూ మంత్రపు పనుల వలన ఉపయోగం లేదని పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పనులు చేసి రైతులు, స్థానికులు, వాహన దారులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

## భట్టిని కలిసిన కాపా సుధాకర్



*తల్లాడ, జూన్ 09, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆదివారం మధిర క్యాంప్ ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఉచిత మజ్జిగ పంపిణి



*కల్లూరు, జూన్ 09, ప్రభాతవార్త*

కాటేపల్లి నరసింహారావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఫౌండర్ కాటేపల్లి రజనీకాంత్ ఆదివారం కల్లూరు బస్టాండ్‌లో ప్రయాణీకులకు, ఆర్టిసి సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. 70 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కాటేపల్లి రజనీకాంత్ వారి తండ్రి గారైన కాటేపల్లి నరసింహారావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయటం పట్ల టీం సత్తుపల్లి తరఫున, ప్రయాణీకుల తరఫున కాటేపల్లి నరసింహారావు ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా కోరుతూ కాటేపల్లి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు, తెలిపారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## గాయత్రీ ఆశ్రమంలో 23వ వార్షికోత్సవ వేడుకలు



*దమ్మపేట రూరల్ ,జూన్ 9 ప్రభాతవార్త :*

స్థానిక మండల కేంద్రంలో ఉన్న గాయత్రీ అమ్మవారి ఆశ్రమంలో ఈ నెల16వ తేదీన శ్రీ గాయత్రీమాతా జయంతి సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర మూర్తిజీ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 5.30 నుండే అమ్మవారికి అభిషేకములు,అలంకరణ,సామూహిక జపములు, 8గంటలకు హోమమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విశ్వమానవ కళ్యాణము కొరకు,సద్భావన అభివృద్ధి కొరకు, సకల జనుల సంపూర్ణ ఆరోగ్యముకొరకు నిర్వహించు ఈ వేడకలలో సాంస్కృతిక నృత్యకార్యక్రమములు, కూచిపూడి నృత్యాలు ప్రదర్శించబడుచున్నవని, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ చే మహా అన్నప్రసాద వితరణ గావించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు.

## రామోజీరావు అంత్యక్రియల్లో పాల్గొన్న తుమ్మల



*దమ్మపేట, జూన్ 9 ప్రభాతవార్త:*

మీడియా దిగ్గజం, అక్షరయోధుడు ఈనాడు, ఈటివి, మార్గదర్శి అధినేత రామోజీరావు అంత్యక్రియల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌సిటీలోని స్మృతివనంలో తెలంగాణ ప్రభుత్వ లాంచనాలతో జరిగిన అంత్యక్రియల్లో ఆంధ్రప్రదేశ్‌కు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి తుమ్మల నాగేశ్వరరావు నివాళులు అర్పించారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*తల్లాడ, జూన్ 09, ప్రభాతవార్త*



విద్యుత్ శాఖలో అనేక సంవత్సరాలుగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎం. ప్రసాద్ అన్నారు. ఆదివారం తల్లాడలో కోటగిరి రంగారావు మీటింగ్ హాల్లో తుమ్మల ప్రకాశరావు అధ్యక్షతన జరిగిన తల్లాడ కమిటీ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే కల్పించుకుని పరిష్కరించాలని కోరారు. సమస్యలపై 14వ తేదీన ట్రాన్స్‌కో సిఎండిని కలవనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు, సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు ఉగ్గం వెంకటేశ్వర్లు, వైరా కార్యదర్శి గురునాథం, తల్లాడ సబ్ డివిజన్ నాయకులు తుమ్మల ప్రకాష్‌రావు, బిల్ కలెక్టర్లు అశోక్, ఆర్టిజన్లు నాగార్జున, మీటర్ రీడింగ్ కార్మికులు సురేష్, వంశీ పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ యూత్ నాయకుడు శివ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెంమండలంలోని దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు లంకా శివ తల్లి లంకా రమాదేవి (50) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం గ్రామంలోని శివ కుటుంబానికి పరామర్శించి తన సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. అలాగే కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసులక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, పిలకా వెంకటరమణారెడ్డి, కెల్లా శేఖర్లు, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు రమాదేవి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## శ్రీముత్యాలమ్మ వారిని దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు ఆదివారం దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, పలువురు కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే దంపతులను దేవాలయంలోకి సాదరంగా ఆహ్వానించారు. దుమ్ముగూడెం గ్రామంలో శ్రీముత్యాలమ్మ అమ్మవారిపై అపార నమ్మకం కలిగిన పాయం దంపతులు తరుచూ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో ఇటీవల ఎమ్మెల్యేగా గెలుపొందిన తరవాత రెండవ సారి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పాయం తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, కాంగ్రెస్ నాయకులు కెల్లా శేఖర్, గద్దం బాలాజీ, లంకా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పేద బ్రాహ్మణాలకు నిత్యావసరాలు పంపిణీ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

శ్రీరామాయణ పారాయణ సేవా సమితి, శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పేద బ్రాహ్మణులకు ఆదివారం శ్రీసత్యసాయిసేవా సమితి భద్రాచలం నందు అయలూరి సుబ్రహ్మణ్యం చేతులమీదుగా నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.కే.రామారావు, కోపూరి సంతోష్, డీ.వీ.శంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో స్వామి వారికి పునర్వసు కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి జన్మనక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం సందర్భంగా పర్ణశాల దేవాలయంలో స్వామి వారికి మాస కళ్యాణాన్ని నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తిరువారాధన, బాలబోగ నివేదన, మూలమూర్తులకు పంచామృతాభిషేకాలు, అనంతరం 10 గంటల 30 నిమిషాలకు ఆలయ వేదపండితులు శాస్త్రయుక్తంగా మాసకళ్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భాగంగా స్వామి వారి యొక్క క్రతువు ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, స్వామి వారి, అమ్మవారి యొక్క ప్రవరలు, మహాసంకల్పం, మంగళాష్టకాలు, మధుపరకములు, చూర్ణిక, జీలకర్రబెల్లం సమర్పణ, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, ఆశీర్వచనం, మంత్రపుష్పం, మంగళహారతి, స్వామి వారికి సమర్పించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా పర్ణశాల దేవాయలానికి వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు విశేష ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, పొడిచేటి సీతారామానుజాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య వైద్యశిబిరం విజయవంతం

**-ఉచిత వైద్యం అందించడం ఎంతో సంతృప్తికరం**

**-డాక్టర్లు పవన్‌రెడ్డి,గీతాపావని**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో భద్రాచలంకు చెందిన సూర్య హస్పిటల్ నిర్వహకులు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం ఆదివారం విజయవంతం అయింది. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసులక్ష్మిలు ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సూర్య ఆసుపత్రి స్పెషలిస్టు డాక్టర్లు డా.పవన్‌రెడ్డి, డా.గీతాపావనిలు మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతం అయిన దుమ్ముగూడెం మండలంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం దైవకార్యంగా భావించి ఈ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని ప్రజలకు స్పెషలిస్టు డాక్టర్లు అయిన డా.పవన్‌రెడ్డి, డా.గీతాపావనిలో ప్రజలకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి చికిత్సలు నిర్వహించడం సంతోషకరమైన విషయం అని జడ్పీటీసీ, ఎంపీపీ అన్నారు. అనంతరం ఈ వైద్యశిబిరంలో 215 మంది ప్రజలకు ఉచిత వైద్యచికిత్సలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సుమారు రూ. 3లక్షల విలువైన మందులను రోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు లయన్ గాదె మాధవరెడ్డి,



జయచంద్రారెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, అన్నె సత్యనారాయణమూర్తి, లంకా శ్రీనివాసరావు, కనుబుద్ది దేవా, గుడ్ల రాంబాబు, కణితి రాముడు, హరికృష్ణ, పలువురు రాజకీయ పార్టీ నాయకులు, గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్టియన్‌లకు ఎస్సీ సర్టిఫికేట్‌లను రద్దు చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో చర్చిలకు వెళ్ళే క్రిష్టియన్‌లకు రెవెన్యూ అధికారులు ఇచ్చిఎస్సీ సర్టిఫికేట్‌లను రద్దు చేయాలని బీసీసీలుగా ఉన్న క్రిష్టియన్‌లకు ఎస్సీ సర్టిఫికేట్‌లు ఇవ్వడం చట్టవిరుద్ధమని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు అధికారులను డిమాండ్ చేశారు. ఆ సంఘ సమావేశం రేగుబల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జెట్టి వెంకటరాజు మాట్లాడుతూ .. రెవెన్యూ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు ఎన్ని సార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని, బీసీసీలుగా ఉన్న క్రిష్టియన్లకు ఎస్సీ సర్టిఫికేట్‌ల జారీ నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తేలా ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, ముత్యాలు, రవి, మురళి, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలో గల సారపాకలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. సారపాక పట్టణంలో గల మెయిన్ రోడ్డులో డ్రైనేజీలో మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ డ్రైనేజ్ నిండి కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సి వస్తుందోనని పట్టణ వాసులు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ పరిధిలో నివసించే ప్రజలు ఇళ్ల ముందు కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీ తమ తలరాతలు ఇంతేనని గడుపుతూ వస్తున్నారు. రానున్నది వర్షాకాలం పగలు, రాత్రి తేడా లేకుండా దోమల వృద్ధి చెంది వాటి వ్యాప్తి పెరిగి



సీజనల్ వ్యాధులు మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం లేకపోలేదు. దీని కారణంగా పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రతిరోజు మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నేటి తరం యువతకు బిర్సాముండా ఆదర్శం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::

నేటి తరం యువతకు భగవాన్ బిర్సా ముండా జీవితం ఆదర్శం అని భద్రాచలం ఆదివాసీ సమితి కమిటీ ముఖ్య సలహాదారుడు పూనెం వీరభద్రం అన్నారు. ఆదివారం పట్టణంలో బిర్సాముండా 124వ వర్ధంతి సందర్భంగా పాత మార్కెట్ నందు బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు బిర్సా ముండా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పూనెం కృష్ణదొర, అడ్వకేట్ పాయం రవివర్మ, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఉపాధ్యక్షరాలు కొంద్రు సుధారాణి, ఏఈడబ్ల్యూసీపీ రాష్ట్ర నాయకుడు కొండ్రు వీరాస్వామి, గిరిజన మోర్చా నాయకులు పాయం వెంకయ్య, సంఘం సభ్యులు చిచ్చడి సత్యనారాయణమూర్తి, ఇర్పా శ్రీనివాస్, ఆదిలాబాద్ జిల్లా తుడుందెబ్బ నాయకులు, ఆదివాసీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.